

STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL


GST NO: 36ACPPF9587L2ZM    TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం    తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 91 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 గురువారం 12 జూన్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్




# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

- వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం
- త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు
- వ్యాప్కోస్ సూచన మేరకు స్థల మార్పు
- ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందచేత
- 50 నిముషాల పాటు కెసిఆర్‌ను విచారించిన కమిషన్
- ఓపెన్ కోర్టు కాకుండా ఇండోర్‌లో విచారణ
- కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కెసిఆర్

హైదరాబాద్,జూన్11 (సమయజ్యోతి):



క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకర మైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుందని ఘాటు విమర్శలు చేశారు. వంద జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు.

# తెలంగాణ దాహాన్ని తీర్చిన దార్శనికుడు

**కాళేశ్వరంతో కరువును తరిమిన నేత**

- ఇరిగేషన్‌పై కెసిఆర్‌కున్న అవగాహన మరెవ్వరికీ లేదు
- తెలంగాణ సాధించిన నేతగా..సస్యశ్యామలం చేసిన నేతగా గుర్తింపు
- చరిత్రలో కెసిఆర్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది
- కెసిఆర్‌ను దార్శనికతను అర్థం చేసుకోవడం కాంగ్రెస్‌కు అసాధ్యం
- విచారణల పేరుతో రేవంత్ రెడ్డి కెసిఆర్ వెంట్రుక కూడా పీకలేడు
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్,జూన్11(సమయజ్యోతి):



కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. కేసీఆర్ బలం, జీవన దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి జోకర్ కాంగ్రెస్ నాయకులకు జీవితకాలం కూడా చాలదు. అల్ప మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ నాయకులు వందజన్మలు ఎత్తినా కూడా కేసీఆర్ సాధించిన విజయాల్లో పదవంతైనా సాధించలేరు అని కేటీఆర్ పేర్కొన్నారు. మిగతా 2లో

# దేశంలో 7వేలకు పైగా కోవిడ్ కేసులు

**ప్రధానిని కలవాలంటే కోవిడ్ టెస్ట్**

**తప్పనిసరి అధికార వర్గాల సమాచారం**

న్యూఢిల్లీ,జూన్11(సమయజ్యోతి):



దేశ వ్యాప్తంగా కోవిడ్ కేసులు అమాంతంగా పెరిగిపోయాయి. పదుల్లో ఉండే కేసులు ఇప్పుడు వేలల్లోకి వచ్చేశాయి.అన్ని రాష్ట్రాల్లోకరోనా కేసులు పెరిగిపోయాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 7 వేలకు పైగా కోవిడ్ కేసులు నమోదయ్యాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి కార్యాలయం కూడా అప్రమత్తం అయింది.



## ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థ బలోపేతం

● కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు● కమిషన్ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు● ఎంతటి వారున్నా వదిలేది లేదన్న మంత్రి పొంగులేటి

ములుగు,జూన్11(సమయజ్యోతి):


గత భారాస ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు.ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థను బలోపేతం చేసుకున్నారని ధ్వజమెత్తారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని, ఎంతటి వారైనా తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగులో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ... గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర కమిషన్ రిపోర్ట్ వచ్చాక చట్టపరమైన చర్యలు తప్పవని, ఎంత పెద్దవాళ్లు ఉన్నా వదలబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు.

## కాళేశ్వరంపై అసలు విషయాలు

# బయట పెడతా

**తాను ఉన్నంతవరకు కాంగ్రెస్‌లోకి కెసిఆర్‌ను రానివ్వను**

- తెలంగాణకు ప్రథమ శతృవు కెసిఆర్ కుటుంబమే
- తెలంగాణ అభివృద్దికి కిషన్ రెడ్డి ప్రధాన అడ్డంకి
- హైదరాబాద్‌కు వచ్చాక మంత్రులకు శాఖల కేటాయింపు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



న్యూఢిల్లీ,జూన్11(సమయజ్యోతి):

తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండిపడ్డారు. దిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై దిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు. హైదరాబాద్ వచ్చాక అందరితో సంప్రదించి శాఖలు నిర్ణయిస్తామని తెలిపారు. కర్ణాటక కులగణనపై మాత్రమే అధిష్ఠానం వద్ద చర్చలు జరిగాయన్నారు. కాళేశ్వరంపై రెండు రోజుల్లో మీడియా సమావేశం నిర్వహిస్తానని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కాళేశ్వరం డాక్యుమెంట్లు అన్నింటినీ బయటపెడతానన్నారు. తెలంగాణకు సంబంధించి కేంద్రంలో అన్నింటికీ అడ్డుపడుతోంది కిషన్‌రెడ్డేనని ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకూ ఆయన నిధులు సాధించలేదని విమర్శించారు. కొత్త మంత్రులపై శాఖల కేటాయింపుపై సీఎం స్పష్టత ఇచ్చారు. తన దగ్గర ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేదన్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు. అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు.

## కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు

- ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థ బలోపేతం
- కమిషన్ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు
- ఎంతటి వారున్నా వదిలేది లేదన్న మంత్రి పొంగులేటి

ములుగు,జూన్11(సమయజ్యోతి):



గత భారాస ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు.ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థను బలోపేతం చేసుకున్నారని ధ్వజమెత్తారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని, ఎంతటి వారైనా తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగులో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ... గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర కమిషన్ రిపోర్ట్ వచ్చాక చట్టపరమైన చర్యలు తప్పవని, ఎంత పెద్దవాళ్లు ఉన్నా వదలబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవని స్పష్టం చేశారు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే.. అందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయన్నారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని పొంగులేటి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు అంశాల్లో దోచుకోవడం పెట్టుకున్నారు. కాళేశ్వరాన్ని ఎనిమిదవ వింతగా చూపించారు. గొప్ప ప్రాజెక్టుగా చెప్పిన కాళేశ్వరం వాళ్లున్న (బీఆర్ఎస్) సమయంలోనే కూలిపోయింది. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కాళేశ్వరంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కాపాడే ప్రయత్నం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడానికి గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేసారు. రాష్ట్ర సంస్థలతో విచారణ జరిపితే పొలిటికల్, తప్పుడు ప్రచారాలు జరుగుతాయని కేంద్ర సంస్థతో విచారణ చేపట్టారు. కాళేశ్వరం నిర్మాణంలో ఉన్న లోపాలు బయటపడ్డాయి.

# కాళేశ్వరంపై అసలు విషయాలు బయట పెడతా

మొదటి పేజీ తరువాయి

తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు-తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్ట్ ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# టీ పీ సీ సీ ఉపాధ్యక్షుడిగా నవాబ్ ముజాహిద్ ఆలం ఖాన్ నియామకం

హైదరాబాద్, జూన్ 7:సమయజ్యోతి

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) సంస్థాగత పునర్వ్యవస్థీకరణలో భాగంగా సీనియర్ నేత మరియు పార్టీకి నిబద్ధత గల నాయకుడు నవాబ్ ముజాహిద్ ఆలం ఖాన్ ను ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీకి బలమైన నాయకత్వాన్ని అందించేందుకు టీపీసీసీ ఈ దశలో చేపట్టిన సంస్థాగత విస్తరణలో ఇది ప్రధానంగా భావిస్తున్నారు.పార్టీలో దీర్ఘకాలంగా చురుకుగా పనిచేస్తున్న ఆలం ఖాన్‌కి, పార్టీ కార్యక్రమాల్లో నిరంతరం పాల్గొంటూ వచ్చిన సేవలకు గుర్తింపుగా ఈ పదవి లభించింది. ఈ నియామకానికి ఆయన అనుచరులు మరియు పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ముజాహిద్ ఆలం ఖాన్ పార్టీ అగ్రనేతలకు, ముఖ్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడం ప్రసాద్ కుమార్, టీఎల్పీకి ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు."ఈ బాధ్యత లభించడం నాకు గౌరవంగా ఉంది. ఈ పదవికి తగిన గౌరవాన్ని నిలబెట్టేలా నిర్వర్తిస్తాను," అని ఖాన్ అన్నారు. "నాకు అప్పగించిన ప్రతి బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా నా కృషిని కొనసాగిస్తాను" అని తెలిపారు.

ఈ నియామకాన్ని పార్టీ రాబోయే రాజకీయ పోరాటాల్లో మరింత సమర్థంగా పోటీపడేందుకు తీసుకున్న వ్యూహాత్మక చర్యగా రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.



# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

మొదటి పేజీ తరువాయి

ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు- కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు-, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీమ్ మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీమ్ ఇచ్చిన నివేదిక మేరకు లోకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్ధిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ ఆనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

# టిపిసిసి ఉపాధ్యక్షురాలుగా నియమితులైన ఆత్రం సుగుణక్కను సన్మానించిన మంత్రి సీతక్క

జన్నారం 11 జూన్ సమయజ్యోతి

తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్,శిశు సంక్షేమ శాఖ,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ను ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క మంగళవారం రాత్రి హైదరాబాద్ లోని ప్రజాభవనంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క నూతనంగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలిగా నియమితులైన సుగుణక్కను శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మంత్రి సీతక్కను సుగుణక్క శాలువా కప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలి తెలియజేశారు.



# కాళేశ్వరంతో కరువును తరిమిన నేత

మొదటి పేజీ తరువాయి

కెసిఆర్ కాళేశ్వరం విచారణకు హాజరయిన సందర్భంగా, బీఆర్‌కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకర మైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుందని ఘాటు విమర్శలు చేశారు. వంద జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేడు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఈ చిల్లర రాజకీయాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉండాలి. రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో బట్టలిప్పి నిలబెట్టే రోజులు వస్తాయి. రేవంత్ రెడ్డి లాంటి చిల్లర నాయకుడికి కేబినెట్ అంటే అర్థం కాదు.. కేబినెట్ ఎట్ల పని చేస్తదో తెలియదు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం ఆయనకు. విచారణల పేరిట రేవంత్ రాక్షసానందం పొందుతున్నారు. నిజం నిలకడగా తేలుతుంది. కొన్ని రోజులు కాళేశ్వరం అని, ఫోన్ ట్యాపింగ్ అని, ఈ ఫార్ములా అని డ్రామాలు ఆడుతున్నారు. మంత్రి వర్గ విస్తరణ చేయలేని సీఎం..చివరకు శాఖలు కేటాయించు కోలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణను తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ పేర్కొన్నారు. కేసీఆర్‌ను కమిషన్ ముందు నుంచో బెడితే నీకు పైశాచిక ఆనందం వస్తుంది కానీ.. ఆయన ఖ్యాతి ఇసుమంత కూడా తగ్గదు అని కేటీఆర్ అన్నారు. ఆయన ఎప్పటికీ తెలంగాణ కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన ధీరుడే.. మీరంతా సూర్యుడిని అరచేత్తో ఆపాలనుకునే మూర్ఖులే! అని మండిపడ్డారు. బ్యాగులు మోసే మీకు భగీరథ ప్రయత్నాలు అర్థం కావడానికి ఎన్ని జన్మలైనా సరిపోవు. తెలంగాణ కన్నీళ్లు తుడిచిన కాళేశ్వరాన్ని అర్థం చేసుకోవడానికి మీ తెలివి సరిపోదు! ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోయే వాస్తవం.. తెలంగాణని తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం! అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. చివరకు జై కేసీఆర్.. జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు. ఈ సందర్భంగా కెటిఆర్ వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అనేకులు ఉన్నారు.


దక్షిణ మధ్య రైల్వే

Follow us on X @SCRailwayindia

ద.మం. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును

నం NW/148/WIII/ టెండర్ నోటీసు/ 2025-26. తేదీ: 10.06.2025

PUB/0696

ఇప్పటికే www.ireps.gov.in వద్ద అప్ లోడ్ చేయబడిన టెండర్ వివరాలు

SI.NO 1. టెండర్ నో T-202526-3-012 అథారిటీ కో-ఆర్డ్ టెండర్ విలువ రూ. 20-507369.80 రూ. 252500.00 పూర్తి కాలం పన్నెండు నెలలు అడెన్/AWB విభాగంలో 8 టైప్-III క్వార్టర్ యొక్క పని నిబంధన యొక్క వివరణ. టెండర్ రూపం రూ. 0

SI.NO 2 టెండర్ NO T-202526-3-013 అథారిటీ కోడ్ ఆర్డ్ టెండర్ విలువ రూ. 189 733987.11 రూ. 1098700.00. పూర్తి కాలం పద్దెనిమిది నెలలు. పని యొక్క వివరణ: వివిధ స్టేషన్ (దశ-II) వద్ద 16.72 కిలో మీటర్ల సరిహద్దు పొడవు కోసం 130 కిలో మీటర్ల వేగంతో మరియు అంతకంటే ఎక్కువ వేగంతో ట్రాక్ వెంట సరిహద్దు గోడను అందించడం. టెండర్ రూపం రూ. 0

SI.NO 3. టెండర్ నో T-201526-3-014 అథారిటీ కోడ్ ఆర్డ్ టెండర్ విలువ రూ. 125 081145.55. రూ. 775400.00. పూర్తి కాలం పన్నెండు నెలలు పని యొక్క వివరణ (SW-I) నెడ్: PRLI-PBN: LC No.21 @KM. 280/2-3 B/W వాడ్గావ్ నీలా-పార్లీ వైజ్నాథ్ STNS కు బదులుగా నిర్మించిన రబ్ వద్ద లెఫ్ట్ ఓవర్ వర్క్స్ నిర్మాణానికి ప్రతిపాదన. (SW-II) NED: PRLI-PBN: LC No.22 @KM.278/5-6 B/W WDN-PRLI స్టేషన్‌కు బదులుగా రబ్ వద్ద లెఫ్ట్ ఓవర్ వర్క్స్ వద్ద అందించడం. రూ. 0

SI.NO 4. టెండర్ నో T-202526-3-015. అధికారం కో-ఆర్డ్ టెండర్ విలువ రూ. 150 36431.42. రూ. 225200.00. పూర్తి కాలం తొమ్మిది నెలలు. 12 సంఖ్య వద్ద విద్యుత్తుతో పనిచేసే లిఫ్టింగ్ బారియర్ (EOLB) తో యాంత్రికంగా పనిచేసే లిఫ్టింగ్ బారియర్ (MOLB) యొక్క పని యొక్క వివరణ యొక్క వివరణ. లెవల్ క్రాసింగ్ గేట్స్. (గూమ్టీతో) టెండర్ రూపం యొక్క ఖర్చు రూ. 0

SL No. 1. టెండర్ నెం. T-202526-3-012, T-201526-3-013, T-201526-3-015. పని యొక్క సారూప్య స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేయడానికి) ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పనులు (ట్రాక్ వర్క్స్/జోనల్ వర్క్స్ మినహా).

SL No. 2 టెండర్ నెం. T-20102526-3-014 పని యొక్క సారూప్య స్వభావం (50 లక్షల కంటే ఎక్కువ ఖర్చు చేయడానికి) ఓపెన్/వెల్/పైల్ ఫౌండేషన్‌తో పాటు వంతెన/రాబ్/రబ్ వర్క్ నిర్మాణంతో కూడిన ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పని.

పై టెండర్ 15.00 గంటలకు 03.07.2025 లో మూసివేయబడుతుంది.

సీనియర్ డెన్ / కో - ఆర్డ్ / నాందెడ్

A0854

మరింత టెండర్ షరతులు/వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్ లోడ్ చేయడానికి, దయచేసి వెబ్‌సైట్‌ను https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద సందర్శించండి


# దేశంలో 7వేలకు పైగా కోవిడ్ కేసులు

మొదటి పేజీ తరువాయి


మరో 783 మంది కోలుకున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 68 మరణాలు నమోదయ్యాయని పేర్కొంది. దేశంలో కోవిడ్ యొక్క కొత్త వేరియంట్ కూడా వ్యాప్తి చెందుతున్నట్లు- కనుగొనబడింది. దేశ వ్యాప్తంగా 163 మంది సోకిన వారిలో కొత్త ఓమిక్రాన్ వేరియంట్ ఎక్స్ఎఫ్ జి ఉనికిని కనుగొన్నట్లు- ఇండియన్ జెనోమిక్స్ కన్సార్టియం ప్రకటించింది. గతంలో జెఎన్1 , ఎల్ఎఫ్7 మరియు ఎక్స్ఎఫ్ జి వంటి ఓమిక్రాన్ వేరియంట్‌లు భారతదేశంలో వ్యాపిస్తున్నాయని ఐసిఎంఆర్ నిర్ధారించింది. కేరళలో 96 కొత్త కేసులు నమోదు కావడంతో మొత్తం సోకిన వారి సంఖ్య 2,053కు చేరుకుంది. పీఎంవో సూచన మేరకు బుధవారం సాయంత్రం ప్రధాని మోడీని కలవనున్న ఢిల్లీ ముఖ్యమంత్రి, ఏడుగురు ఎంపీలు, ఎమ్మెల్యేలతో సహా ఢిల్లీకి చెందిన దాదాపు 70 మంది బీజేపీ కార్యకర్తలు ఆర్టీ-పీసీఆర్ పరీక్ష చేయించుకోనున్నట్లు వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోడీ అన్ని రాష్ట్రాల పార్టీ నాయకులకు రాత్రి 7:30 గంటలకు విందు ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో అందరూ కూడా కోవిడ్ టెస్ట్ చేయించుకున్నట్లు- సమాచారం. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ బుధవారం విడుదల చేసిన లెక్కల ప్రకారం.. గత 24 గంటల్లో దేశంలో 306 కొత్త కేసులు నమోదవడంతో పాటు- ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121లకు చేరింది. దేశంలో కోవిడ్ మృతుల సంఖ్య 74కు పెరిగింది. కేరళలో అత్యధికంగా 2,223 యాక్టివ్ కేసులు ఉండగా.. గుజరాత్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తేయండి

## హైకోర్టును ఆశ్రయించిన నలుగురు అభ్యర్థులు

హైదరాబాద్,జూన్11 (సమయజ్యోతి):

తెలంగాణలో గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని కోరుతూ హైకోర్టును పలువురు ఆశ్రయించారు. ఈ మేరకు నాలుగు పిటిషన్లు దాఖలయ్యాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా కేంద్రాల కేటాయింపు, మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని పలువురు అభ్యర్థులు గతంలో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. గత నెలలోనే ఈ పిటిషన్లపై వాదనలు జరిగాయి. పునర్‌మూల్యాంకనం చేయాలని లేదా మరోసారి మెయిన్స్ నిర్వహించాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోరారు. అభ్యర్థులు కేవలం అపోహపడుతున్నారని, నిపుణులతో మెయిన్స్ పత్రాల మూల్యాంకనం చేయించామని టీ-జీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గ్రూప్-1 నియామకాలు ఆలస్యమైతే ఎంపి-కై-న అభ్యర్థులు నష్టపోతారని పేర్కొన్నారు. వాదనలు విన్న న్యాయస్థానం గ్రూప్-1 నియామకాలపై స్టే విధించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయొచ్చని ఆదేశించింది. గ్రూప్-1 నియామకాలపై విధించిన స్టేను ఎత్తివేయాలని కోరుతూ గ్రూప్-1కు ఎంపికైన నలుగురు అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానంలో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. బుధవారం విచారణ సందర్భంగా స్టే వెకెట్ పిటిషన్లపై వాదనలు జరిగాయి. కౌంటరు దాఖలు చేయడానికి టీజీపీఎస్సీ, ఇతర న్యాయవాదులు సమయం కోరారు. విచారణను ఆలస్యం చేయొద్దని, దీని వల్ల ఎంపి-కై-న అభ్యర్థులకు ఇబ్బందులు ఉంటాయని హైకోర్టు తెలిపింది. వినిపించిన వాదనలే మళ్లీ వినిపించొద్దని, ఈనెల 30న పూర్తి స్థాయి వాదనలు వింటామని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.




దక్షిణ మధ్య రైల్వే

Follow us on X @SCRailwayindia S.C రైల్వే యొక్క టెండర్ నోటీసుల వివరాలను మా వెబ్‌సైట్‌లో చూడవచ్చు: www.scr.indianrailways.gov.in

నం Y/C. E-AUCTION/HYB/2025-26. తేదీ 10.06.2025

PUB/0701

సౌత్ సెంట్రల్ రైల్వే యొక్క హైదరాబాద్ విభాగంలో వాణిజ్య ప్రచార ఒప్పందాలు మరియు పార్కింగ్ స్టాండ్ ఒప్పందాల అవార్డు.

ఇ-వేలం యొక్క షెడ్యూల్ క్రింద ఇవ్వబడింది:

| ఎస్. నం. | వర్గం | కేటలాగ్ నం. | వివరాలు | వేలం తేదీ | వేలం ప్రారంభ సమయం | వేలం ముగింపు సమయం |
|---|---|---|---|---|---|---|
| 1 | పార్కింగ్ | HYB-MIXED-43 | 06 స్టేషన్ల వద్ద పార్కింగ్ స్థలాల అవార్డు, సిద్దిపేట్, మీర్జపల్లి, ఫలక్నుమా, అల్వాల్ (మరొక వైపు), గుండ్లాపోచంపల్లి, షాదన్నగర్ మరియు అక్కన పేట్ రైల్వే స్టేషన్లు | 21/06/2025 | 11:30 | 13:00 |
| 2 | ADVN-HYB-BSX-OSN-127-25-1 (స్టేషన్ ఆవరణలో ప్రకటనలు (నాన్-డిజిటల్) | | బసార్, ధర్మాబాద్ & ఉమ్రీ రైల్వే స్టేషన్ల వద్ద ప్రకటనల హక్కులు BSX -1132 చదరపు అడుగుల DAB -780 చదరపు అడుగులు, UMRI -584 చదరపు అడుగుల మొత్తం వైశాల్యం 2496 చదరపు అడుగులు | 21/06/2025 | 11:30 | 13:10 |
| 3 | చెల్లించి మరుగు-దొడ్లు వాడండి | pnU-HYB-T0i-27-25-1 (Pay and Use Toilets) | నిజామాబాద్ రైల్వే స్టేషన్ (MUE END) వద్ద పే & వాడకం మరుగుదొడ్ల ఒప్పందం యొక్క ఆపరేషన్ మరియు నిర్వహణ | 21/06/2025 | 11:30 | 13:20 |

A0860

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, హైదరాబాద్

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సౌకర్యాలు కల్పించాలి

## - కలెక్టర్ అభిలాష అభినవ్

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్**

**బ్యూరో జూన్ 11.**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ లలో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిర్మల్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.బుధవారం దిలావర్‌పూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల మైదానం, తరగతి గదులు, వంటగది, నిల్వ గది (స్టోర్‌రూమ్), కుళాయిలు తదితర సదుపాయాలను పరిశీలించారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థుల సంఖ్య, విద్యా ప్రమాణాలు, నిర్వహణ అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.రేపటి(12.06.2025) నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానుండటంతో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పిచ్చి మొక్కలు తొలగించడంతో పాటు పాఠశాలల పరిశుభ్రత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ఈ పరిశీలనలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు, కేజీబీవీ ల పర్యవేక్షకురాలు సలోమి కరుణ, అధికారులు లింబాద్రి, ప్రవీణ్, ఉపాధ్యాయులు, సిబ్బంది



# అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అరవింద ఆధ్వర్యంలో బుధవారము అంగన్వాడి కార్యకర్తలు పిల్లలతో కలిసి అమ్మ మాట అంగన్వాడి బాట ర్యాలీ జరిపారు. చిన్నారులను అంగన్వాడీలో చేర్పించాలని ప్రచారం చేశారు. అంగన్వాడీ టీచర్లు అనురాధ భారతి పద్మ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలి పనులు వేగవంతం చేయాలి

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని, లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మేజర్ పంచాయతీ కార్యాలయంలో బుధవారం కార్యా నిర్వాహకులు రమేష్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్రెడ్డి మాట్లాడారు. ఇంకా మొదలు పెట్టని లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని కోరారు. ఈవో రమేష్ మాట్లాడుతూ మండల కేంద్రంలో మొత్తంగా 94 ఇల్లు మంజురవగా ఇప్పటికే 50% పైగా ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించారని పేర్కొన్నారు. మిగతావారు పనులు చేపట్టాలని అన్నారు. నాయకులు గజ్జల రాజు శ్రీనివాస్ గౌడ్ ప్రశాంత్, జిపి సీనియర్ అసిస్టెంట్ బిక్షపతి పాల్గొన్నారు.



# ప్రపంచంలోనే నాలుగో స్థానానికి చేరిన భారత దేశ ఆర్థిక వ్యవస్థ

## - నల్లూరి గంగ సాయన్న

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

ప్రధాని నరేంద్ర మోడీ 11 ఏళ్ల సుపరి పాలన, అభివృద్ధి కారణంగా ప్రపంచంలోనే భారతదేశం ఆర్థిక వ్యవస్థ నాలుగవ స్థానానికి చేరిందని బిజెపి సేండ్లు నల్లూరి గంగ సాయన్న బాల్కొండ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు అంబటి నవీన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. దేశ ప్రజలు సుఖ సతోషంగా ఉన్నారని అన్నారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్తాన్లో ఉన్న 9 తీవ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేసి 100 పైచిలుకు ఉగ్రవాదులను మన భారత జవాన్లు మట్టుపెట్టారని, పాకిస్తాన్లో ఒక్క పౌరుడికి కూడా చిన్న గాయం కాకుండా పాకిస్తాన్ ఏర్బేస్లను ధ్వంసం చేసి పాకిస్తాన్ కు బుద్ధి చెప్పారని, పాకిస్తాన్ బయపడి దిక్కుతోచని స్థితిలో చర్చల పేరిట భారత్ వద్దకు కాళ్ళ బేరానికి వస్తే యుద్ధాన్ని ఆపడం జరిగిందని, విజయం సాధించిన మన జవాన్లకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి బిజెపి అనుబంధాలను సంఘాల నాయకులు తోట చిన్నయ్య, ఆరేపల్లి నరసయ్య, జక్కం శ్రీకాంత్, సాయి కిరణ్, సత్యనారాయణ, కాల రవి, కొత్తింటి రాకేష్, చేర్యాల జగన్, చేర్యాల కార్తీక్, ఎంపాల సుదర్శన్, తోట నవీన్, పెండరీ నరసయ్య, దుడ్డెల దేవేందర్, కౌడ చిన్న భావన, తోట నగేష్, నేరెళ్ళ నవీన్,లింగం,ఉట్నూర్ ఉట్నూర్ రాంకిషన్, బండారి భూమేశ్వర్, కీని గంగాధర్, ముత్యాల నందిన్, నవీన్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాలేశ్వరం ప్రాజెక్టు డిజైన్ చేసిన మేధావి విచారణ కమిషన్ ముందుకు ఎందుకు రావడం లేదు

## -కనమేని చక్రధర్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

కాలేశ్వరం ప్రాజెక్టును మేధాశక్తితో తానే డిజైన్ చేశానని గొప్పలు చెప్పుకున్న కేసీఆర్, విచారణ కమిషన్ ముందుకు రావడానికి ముఖం చాటేస్తున్నాడని పార్లమెంటరీ కో-కనమేని చక్రధర్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని తెర్లమద్ది గ్రామంలో బుధవారము సమావేశంలో తెలిపారు. కేసీఆర్, లక్ష కోట్లు వెచ్చించి కాలేశ్వరం గుది బండను ప్రజల ఎత్తిన మోపారని ఆరోపించారు. కాలేశ్వరం ప్రాజెక్టు పై నిజాలు చెప్పి తప్పు ఒప్పుకోవాలన్నారు. టిఆర్ఎస్ హాయంలో అభివృద్ధి తక్కువ, స్కాములు ఎక్కువ జరిగాయి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం, రైతులకు ఉచిత విద్యుత్తు, రెండు లక్షల రుణమాఫీ ఘనత సీఎందే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంతో రైతులకు సరైన న్యాయం



జరుగుతుందని అపరిష్కృత సమస్యలు కూడా పరిష్కారం అవుతాయి అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. సమావేశంలో మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కలకొండ కిషన్ రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ అంజన్ రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా సభ్యులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహనా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలము నామాపూర్ గ్రామంలో బుధవారము రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా మహిళా సంఘాలకు సభ్యులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహనా కార్యక్రమంలో భాగంగా పొదుపు, బడ్జెట్, నామినేషన్ ప్రాముఖ్యత, ఉద్గామ్ పోర్టల్, ఆర్బీఐ అంబుడ్సమేన్ పథకం, సైబర్ నేరాల గురించి ఆర్బీఐ ఎల్డి సాయితేజ రెడ్డి, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లిఖార్జున అవగాహన కలిగించారు. కార్యక్రమంలో సెర్ప్ ఏపీఎం దేవరాజు, ఆర్థిక అక్షరాస్యత కౌన్సెలర్స్ హరీష్, కల్పన, శ్రీకాంత్, మహిళ సంగం లీడర్ శహనాజ్, సభ్యులు పాల్గొన్నారు.



సమయజ్యోతి
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

### బడిగంటలు మోగే వేళ..

# సమస్యల గుదిబండ !

నేటినుంచి బడగంటలు మోగనున్నాయి. పాతవాసనలే ఇంకా గుప్పుమంటున్నాయి. అనేక సమస్యలు ఉన్నా కనీస సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. కిలో రూపాయి బియ్యం, పెన్షన్ల పంపిణీల మీదున్న శ్రద్ధ..పాఠశాలలను బాగుచేసే విషయంలో మాత్రం కానరావడం లేదు. ఈ క్రమంలో గతేడాదికి నేటికి ఏమైనా మార్పులు గోచరించాయా లేదా అన్నది స్కూళ్లకు వెళ్లే టీచర్లను, పిల్లలను అడిగితేనే తెలుస్తుంది. అయితే పాలకుల ప్రకటనల్లో ఉన్న శ్రద్ధ కార్యాచరణలో మాత్రం లేదనే చెప్పాలి. ప్రభుత్వ బడులు బాగా పడ్డాయంటే ప్రైవేట్ స్కూళ్లకు గిరాకీ తగ్గాలి. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకు ఉత్సాహంగా పంపుతున్నారా లేదా అన్నది చూడాలి. దేశ భవిష్యత్ అంతా స్కూళ్లలోనే ఉంది. అవి బాగుపడితేనే దేశం బాగుపడుతుందన్న విషయంలో పాలకులకు పట్టడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో ఏర్పడ్డ ప్రభుత్వాలు ఏడాది పూర్తి చేసుకున్నాయి. ఈ యేడాదిలో తము ఏమైనా మార్పు చేసామా లేదా అన్నది వారే చెప్పాలి. వేసవి సెలవులు తరవాత గురువారం పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో స్కూళ్లపై శ్రద్ధ పెడతారా అని తల్లిదండ్రులు ఆశగా చూస్తున్నారు. 12నుంచి స్కూళ్లు ప్రారంభం కాబోతున్నాయి. ప్రైవేట్ స్కూళ్లను పలుచోట్ల ఇప్పటికే ప్రారంభించారు. ఫీజులను ముందే వసూలు చేసుకుంటున్నారు. కొన్ని స్కూళ్లు ఫీజులను వసూలు చేశాక మెల్లగా నెలాఖరు వరకు ఆన్‌లైన్ క్లాసులంటూ విద్యార్థుల తల్లిదండ్రుకు చెప్పారు. బడిబాట పేరుతో ఆర్భాటాలు చేస్తున్న ప్రభుత్వాలు ప్రైవేట్ స్కూళ్ల పై నియంత్రణ కోల్పోయాయి. బడిబాటను మొక్కుబడిగా గాకుండా పక్కాగా నిర్వహించి, పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించేలా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలి. ప్రైవేట్ యాజమాన్యాలు ఇచ్చే ఆమ్యామ్యాలే వారికి ముఖ్యం కనుక అధికారులు కార్పోరేట్లపై ఈగ వాలకుండా చూసుకుంటున్నారు. నిజానికి వారు చట్టం పరిధిలో ఉన్నారా అన్న అనుమానాలు కూడా కలగమానదు. ఇక సర్కార్ బళ్లల్లో ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు ఏటా ఉండనే ఉంటున్నాయి. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం ప్రభుత్వాలు నడుంబిగించాలి. కేంద్రం కూడా విద్యారంగానికి ఉదారంగా కేటాయింపులు పెంచాలి. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతోనే కార్పోరేట్ స్కూల్లకు కళ్లెం వేయగలం. తామంతా సర్కార్ బడుల్లోనే చదివామని, స్కూళ్లను ఆధునీ కరిస్తామని, డిఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన కొంత ఊరటనిచ్చేదిగా ఉన్నా, ఆచరణలో మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో కూడా విద్యాశాఖ మంత్రి లోకేశ్ కూడా పాఠశాలల బలోపేతానికి అనేక హామీలు ఇచ్చారు. తెలంగాణలో పాఠశాలల ఆధునీకరణకు 2వేల కోట్లు కేటాయిస్తామని సిఎం అన్నారు. గతంలో ఎపిలో ఆంగ్ల మాధ్యమం పేరుతో, నాడునేడుతో జగన్ హడావిడి చేసినా.. క్షేత్రస్థాయిలో పరిస్థితుల్లో పెద్దగా మార్పు రాలేదు. ఈ క్రమంలో దశలవారీగా స్కూళ్లను ఆధునీకరించాలి. మౌళిక వసతులు కల్పించాలి. విద్యపై పెట్టుబడి దేశ సంపద అన్న సిఎం రేవంత్ మాటను నిలబెట్టుకుని చిత్తశుద్ధితో పని చేయాలి. పాఠశాల విద్యను ఎంతగా బలోపేతం చేస్తే సమాజం అంతగా బలోపేతం అవుతుంది. మంచి సమాజాం ఏర్పడడానికి పునాది పడుతుంది. విద్యకు ఎన్నివేల కోట్లు ఖర్చు చేసినా.. అది భవిష్యత్ పెట్టుబడిగానే చూడాలి. అనవసర పథకాలకు దుబారా చేసేకన్నా విద్య,వైద్యంపై శ్రద్ధ పెట్టి నిధులు కేటయిస్తే మంచిది. ఇలా చేయడం కోసం ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు కృషి చేయాలి. ఆరోగ్యశ్రీ పేరుతో కార్పోరేట్ స్కూళ్లకు వందలకోట్లు తగలెయ్యడం మానకుకోవచ్చు ప్రాథమికి ఆరోగ్య కేంద్రాలను, స్కూళ్లను బలోపేతం చేసేందుకు అడుగులు వేస్తేనే మంచిది. దీంతో కార్పోరేట్ స్కూళ్ల దోపిడీ నుంచి తల్లిదండ్రులు బయటపడగలరు. కార్పోరేట్ స్కూళ్లు ముక్కుపిండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నా నియంత్రణ లేకుండా పోయింది. ఏ అధికారి కూడా వారివైపు కన్నెత్తి చూడడం లేదు. లక్షల్లో ఫీజులు వసూళ్లు చేస్తున్నా..అడపాదడపా తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వాలు కిమ్మనకుండా ఉన్నాయి. కెజి టూ పిజి ఉచిత విద్యను అందించడానికి ప్రయత్నాలు సాగాలి. అలాగే పుస్తకాల ముద్రణ ఇంకా కొలిక్కి రాలేదు. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. తెలంగాణలో గత కెసిఆర్ ప్రభుత్వ నిర్వాకం వల్ల వేలాది స్కూళ్లు మూతపడ్డాయి. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు సబ్జెక్టు టీచర్లు లేరు. కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగానే చూడాలి. ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవు తోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట లేకుండా చేయాలి. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్, హిందీ భాషలు నేర్పితే సరిపోతుంది. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయో ద్యమంగా సాగాలి. అలాగే ప్రైవేట్ స్కూళ్లపై అజమాయిషీ చేయాలి. డబ్బులు గుంజే విధానాన్ని అరికట్టాలి. వారు చట్టానికి లోబడి ఉండేలా చూడాలి. అంతేగాని వారిని పట్టించుకోకుండా.. వసూళ్లు చేసుకునేలా ప్రోత్సహించడం అరాచకం తప్ప మరోటికాదు. ఫీజుల నియంత్రణపై వేసిన కమిటీలు ఇచ్చిన సూచనలు బుట్టదాఖలు చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. సర్కార్ బడులను నిజగానే బలోపేతం చేసి, బోధానా సిబ్బందిని నియమించి, మౌళిక వసతులు కల్పిస్తే ప్రజలు తప్పకుండా సర్కార్ బడులనే ఆశ్రయిస్తారు.

# బడి గంటకు వేళాయే

రాష్ట్ర వ్యాప్తంగా పల్లె,పట్నం తేడా లేకుండా జోరుగా బడి బాట.బస్తీ బాట సాగుతోంది తెలంగాణ రాష్ట్రంలోమన ఊరు-మన బడికిఆదరణ పెరిగింది. ఆంగ్లమాధ్యమ బోధనపై విద్యార్థులు,తల్లి దండ్రులు ఆసక్తి కనబుస్తున్నారు. సర్కారు బడుల రూపురేఖలు మారనున్నాయి. ఈ సారి భారీగా ఎన్‌రోల్‌మెంట్ పెరగనుంది.సర్కారు బడుల్లో పిల్లల నమోదు సంఖ్య పెంచడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో కొనసాగుతున్న బడిబాట కార్యక్రమం సత్ఫలితాలనిస్తోంది. ముఖ్యంగా 'మన ఊరు-మన బడి' కార్యక్రమం ద్వారా కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే కార్యక్రమానికి సర్కారు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. మరో వైపు నూతన విద్యాసంవత్సరం జూన్ 12 నుండి ప్రారంభమవుతుండటంతో పాఠశాలల్లో కొత్తగా విద్యార్థుల ప్రవేశాలు పెంచడంపై విద్యాశాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. అందులో భాగంగా ఈ నెల 6నుంచి ఫ్రొఫెసర్ జయశంకర్ పేరిట బడిబాట కార్యక్రమం ప్రారంభించారు. ఈ నెల 19 వరకు కొనసాగనున్నది. ఆ తర్వాత 12 నుంచి 17 వరకు రోజు వారీగా పాఠశాల స్థాయిలో వివిధ కార్యక్రమాలను చేపట్టనున్నారు.ప్రతీ రోజు బడి బాట లో నూతన ప్రవేశాలు భారీగా జరుగుతూ వున్నాయి. అనేక జిల్లాలలో. చాల మంది పిల్లలు సర్కారు బడుల్లో చేరేందుకు పేర్లు నమోదు చేసుకున్నారు.. అయితే ఇందులో ప్రైవేటు పాఠశాలల నుంచి సర్కారు బడుల్లో చేరే వారి పిల్లల సంఖ్య ఎక్కువగా ఉండటం విశేషం.ఎండ ను లెక్క చేయకుండా ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయబృందాలు,విడిగా ప్రతీ విద్యార్థి,వారి తల్లి దండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రచారం చేస్తున్నారు .అంగన్‌వాడీ కేంద్రాల నుంచి కూడా పిల్లలు భారీగానే చేరుతున్నారు. బడి బాట కార్యక్రమం అమలులో భాగంగా తొలి రోజు పాఠశాల పరిధిలోని ఆవాస ప్రాంతాల్లో పిల్లల వివరాలను ఆయా పాఠశాలల టీచర్లు ఇంటింటికి తిరిగి నమోదు చేశారు. ప్రధానంగా బడిబాట ప్రాధాన్యంపై ర్యాలీలు, కరపత్రాల పంపిణీ, తల్లిదండ్రులతో సమావేశం, మన ఊరు-మన బడి పథకం ద్వారా సమకూరే మౌలిక సదుపాయాలు, ఆంగ్ల మాద్యమం గురించి వివరిస్తున్నారు. సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచే దిశగా బడిబాట కార్యాచరణ అమలు చేస్తున్నారు. సర్కారు బడుల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఏటా బడిబాట కార్యక్రమాన్ని జూన్‌లో నిర్వహిస్తుంటారు . బడిబాట కార్యక్రమం ద్వారా బడుల్లో ఎన్‌రోల్‌మెంట్ పెరగడంపై దృష్టి సారించింది. గత విద్యాసంవత్సరం



నుంచి 'మన ఊరు-మన బడి' కార్యక్రమాన్ని అమల చేస్తుండటంతో పాఠశాలలకు మహర్ధశ పట్టింది..అన్ని జిల్లాలలో తొలి విడతగా గుర్తించ బడిన సర్కారు పాఠశాలలను 'మన ఊరు-మన బడి' కింద ఎంపిక చేశారు. ఇప్పటికే ఆయా పాఠశాలల్లో అభివృద్ధి పనులు కూడా దాదాపు పూర్తి అయినాయి. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతులు పెరిగాయి తాంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో విశ్వాసం పెరిగింది. ఆంగ్ల మాధ్యమం లో పిల్లలు ఇబ్బందులు పడతారనే ఉద్దేశంతో పాఠ్యపుస్తకాల్లో కూడా ఓ వైపు తెలుగు, మరోవైపు ఆంగ్లంలో పాఠ్యపుస్తకాలను ముద్రించి పంపిణీ చేయనున్నారు. పిల్లల విద్యాభ్యున్నతికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించి వారిని చేర్పించేలా కార్యాచరణ సిద్ధం చేశారు. అన్ని జిల్లాల్లో లో బడిబాట కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుంది. ఈ సారి ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ పెంపుపై ప్రత్యేక దృష్టి సారించారు. బడిబాటలో భాగంగా ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి బడీడు పిల్లలను బడిలో చేర్చుకుంటున్నారు.. మన ఊరు - మన బడి కార్యక్రమంలో మొదటి విడత నిధులు విడుదల అయ్యాయని, వాటితో నీటి వసతి, విద్యుదీకరణ, శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టారు.ప్రతీ రోజు ఆయా పాటశాల లో విధులు నిర్వహిస్తూ వున్న ఉపాధ్యాయులు ఉదయం 7 నుండి 11 గంటల వరకు గ్రామాలలో తిరుగుతూ ఎండ వేడమి నీ సైతం లెక్క చేయకుండా బడి బాట కార్యక్రమం లో పాల్గొంటూ ప్రభుత్వ పాఠశాలల్లో వున్న సౌకర్యాలు తల్లి దండ్రుల కి చెపుతూ వున్నారు.ఇంటి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ వున్నారు. జిల్లా అధికారులు కూడా ఎప్పటి కప్పుడు బడి బాట కార్యక్రమం మీద సమీక్ష సమావేశం నిర్వహించి సలహాలు సూచనలు ఇస్తూ వున్నారు బడి బాట కార్యక్రమం విజయవంతం లో ప్రజా ప్రతినిధులు,స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీలు,యువత,పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, మహిళా సంఘాలు , అగన్వాఢీ టీచర్లు భాగస్వామయం అవుతూ వున్నారు. సర్కారు బడి..కొలువులకు నిధి. ప్రభుత్వ బడుల రక్షణ మనందరి కర్తవ్యం.ఈ బడి బాట లో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం అవుదాం.జూన్ 12 నుండి పాఠశాలలు ప్రారంభం అవుతాయి ఉపాధ్యాయులు కూడా బడికి వెళ్ళేందుకు సిద్ధం అవుతున్నారు

కామిడి సతీష్ రెడ్డి ములుగు పల్లి ఉన్నత పాఠశాలజయశంకర్ భూపాలపల్లి జిల్లా. 9848445134.తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

# ఆలయ అభివృద్ధికి భక్తుల సహకారం స్ఫూర్తిదాయకం

## ఆలయ కమిటీ అధ్యక్షుడు రమేష్ గౌడ్ మాగనూర్

సమయజ్యోతి న్యూస్ కృష్ణ...

నారాయణ పేట జిల్లా

మాగనూర్ శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ ఆలయ అభివృద్ధికి భక్తులు చేస్తున్న సహకారం స్ఫూర్తిదాయకమని ఆలయ కమిటీ అధ్యక్షుడు రమేష్ గౌడ్ అన్నారు. బుధవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో మక్తల్ (పంచలింగాల) కుచెందిన భక్తులు బిలకంటి శ్రీనివాస్ బిలకంటి శ్రీలత, భక్తిపూర్వకంగా స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు నూతన కళ్యాణమంటప నిర్మాణంలో కరెంటు వైరింగ్ కోసం బిలకంటి శ్రీలత శ్రీనివాస్ దంపతులు తమ వంతుగా రూ. 25 వేల ఆర్థిక సహాయాన్ని' ప్రకటించడం నిజంగా అభినందనీయం అన్నారు.ఈ విధమైన సహకారం ఆలయ అభివృద్ధికి దోహదపడుతుందనీ అన్నారు.భక్తుల భాగస్వామ్యం ద్వారా దేవస్థానం మరింత శ్రద్ధగల భక్తులకు సేవలందించగలదని మేము విశ్వసిస్తున్నమని అన్నారు.వీరి సేవా భావానికి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నమని తెలిపారు.



# ఎలివేటెడ్ తో కూడిన ఘాట్ రోడ్డు పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

## - జి. మధుసూదన్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి చిన్నచింతకుంట మహబూబ్ నగర్ జిల్లా.

దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలంలోని పేదల తిరుపతి శ్రీ.శ్రీ.శ్రీ. కురుమూర్తి దేవస్థానం వద్ద ఎలివేటేడ్ కారిడార్ తో కూడిన ఘాట్ రోడ్ నిర్మాణ పనులకు దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ కురుమూర్తి స్వామి భక్తుల సౌకర్యార్థం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు ఎలివేటేడ్ కారిడార్ తో కూడిన ఘాట్ రోడ్ నిర్మాణానికి 110 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడంతో, నేడు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. అదేవిధంగా దేవాలయం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ( కాటేజెస్, కళ్యాణమండపం) తదితర 60 కోట్ల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే స్వర్ణ సుధాకర్ రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, దేవాలయ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, దేవరకద్ర మార్కెట్ యార్డ్ చైర్మన్ కథలప్ప, టీపీసీసీ నాయకులు దొమ్మటి సాంబయ్య , భాస్కర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, వట్టెం శివ, ఎస్. వెంకటేష్, గంజి బాలరాజ్. కురుమూర్తి దేవస్థానం పాలకమండలి సభ్యులు, ఆర్ అండ్ బి. డి.ఈ సంధ్య, ఏ.ఈ శ్రీనివాస్ రెడ్డి, రాజేష్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల నిరోధానికి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు

## - అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి

నిజామాబాద్ బ్యూరో

మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. ఈ దిశగా ఇప్పటికే తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో నిజామాబాద్ జోన్ పరిధిలో చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలను అందిస్తున్నాయని అన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు వీలుగా యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో రూపొందించిన గోడ ప్రతులు, కరపత్రాలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ బుధవారం తన ఛాంబర్లో ఆవిష్కరించారు. వివిధ శాఖల సహకారంతో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు, నిర్వహించిన దాడులు, స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల గురించి ఆ విభాగం నిజామాబాద్ జోన్ డీఎస్పీ సోమనాథం అదనపు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇటీవలి కాలంలోనే సుమారు రూ. 42.98 కోట్ల విలువ చేసే అల్ప్రాజోలం నిల్వలను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. అల్ప్రాజోలం విక్రేతలను పట్టుకుని పకడ్బందీ విచారణ



జరపడం ద్వారా పొరుగునే ఉన్న మహారాష్ట్రలోని పలు జిల్లాలలో వాటి మూలాలు ఉన్నట్లు కనుగొని అనేక కంపెనీలపై దాడులు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలం నిల్వలు పెద్ద ఎత్తున పట్టుబడ్డాయని అన్నారు. యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పనితీరును అదనపు కలెక్టర్ అభినందిస్తూ, ఇదే స్పూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ప్రజలకు ప్రాణాంతకంగా పరిణమించే అల్ప్రాజోలం, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, గంజాయి వంటి మత్తు పదార్థాలను పూర్తిగా నిర్మూలించే దిశగా అంకితభావంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని హితవు పలికారు. నిరంతర దాడులు కొనసాగిస్తూనే, వీటి పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ వారిని చైతన్యపర్చాల్సిన అవసరం ఉందని అన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ అనేక చర్యలు చేపడుతోందని అదనపు కలెక్టర్ గుర్తు చేశారు. ఎక్కడైనా గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి వాటి రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత శాఖల అధికారులకు సమాచారం అందించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కూడా ఫోన్ చేసి సమాచారం తెలియజేయవచ్చని అదనపు కలెక్టర్ ప్రజలకు సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతారని అన్నారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కోడెలను పక్కదారి పట్టిస్తే చర్యలు తీసుకుంటాం

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

గోశాలలో పంపిణీ చేసే కోడెలను పక్కదారి పట్టిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని, కోడెలను వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. బుధవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో కోడెల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలను పరిశీలించి, అర్హులైన రైతులకు 190 జతల కోడెలను 380 జీవాలను అధికారులు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, కోడెలను పొందిన రైతులు వాటి సంరక్షణ బాధ్యతను పక్కాగా చూడాలని సూచించారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం , జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, గోశాల కమిటీ సభ్యులు రాధా కిషన్ రెడ్డి, పశు వైద్యాధికారులు, రైతులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను నిలిపేయాలి-ఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్

సమయజ్యోతి న్యూస్ హైదరాబాద్ బ్యూరో

కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆపరేషన్ కగారును నిలిపివేయాలని హైదరాబాద్ సీపీఐ కార్యాలయంలో శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఎండిసి చైర్మన్ వీరవత్రి అనిల్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీది గాంధేయా వాదా సిద్ధాంతం. 50 ఏళ్లుగా అధికారంలో ఉన్న కూడా ఇటువంటి హింసాత్మక సంఘటనలకు ఎప్పుడూ పాల్పడలేదు. మావోయిస్టుల చేతుల్లో చాలా మంది కాంగ్రెస్ నేతలు చనిపోయారు. అయిన కూడా కాంగ్రెస్ పార్టీ ఇటువంటి మారణహోమానికి దిగలేదు. రాజశేఖరరెడ్డిగారి హయాంలో మావోయిస్టులను శాంతి చర్చలకు ఆహ్వానించాం. పేదలు, గిరిజనులు హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం మీరు చేస్తున్న పోరాటం, భూస్వాములకు వ్యతిరేకంగా మీరు చేస్తున్న పోరాట భావజాలం..కాంగ్రెస్ పార్టీ భావజాలం ఒక్కటే. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు హింసను ప్రోత్సహించదని ఆ సందర్భంగా స్పష్టం చేశాం. పేదల కోసం, గిరిజనుల కోసం, సామాజిక న్యాయం కోసం సీపీఐ (మావోయిస్ట్) ప్రధాన



కార్యదర్శి నంబాల కేశవరావు తన జీవితాంతం పోరాడారు. తుది శ్వాస వరకు తాను నమ్మిన సిద్ధాంతాన్ని విడిచిపెట్టలేదు. అటువంటి వ్యక్తిని కాల్చి చంపి, శవాన్ని కూడా కుటుంబ సభ్యులకు అప్పగించకుండా అత్యంత దారుణంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నా. కేశవరావుగారు దేశంలోని పేదల ప్రజల పక్షాన పోరాడారు. దేశానికి వ్యతిరేకంగా ఎప్పుడూ పోరాటం చేయలేదు. దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని ఎప్పుడూ ప్రయత్నించ లేదు. అయినప్పటికీ ఒసామాబిన్ లాడెన్ ను చంపిన తర్వాత అమెరికా ఏ విధంగా వ్యవహరించిందో బీజేపీ ప్రభుత్వం కూడా కేశవరావు విషయంలో అదే విధంగా ప్రవర్తించిడం దారుణం అన్నారు.

# అత్యంత భక్తిశ్రద్ధలతో వటసావిత్రి పూజలు

సమయజ్యోతి న్యూస్ జూన్ 11 బజార్ హత్నూర్ బోథ్

సోనాల మండల కేంద్రంలోని శ్రీరామాలయంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా గ్రామంలోని మహిళలు వట సావిత్రి పూజలను నిర్వహించారు. ఉదయం పూట నుండే మహిళలంతా రామాలయంలో ఉన్నటువంటి మర్రిచెట్టు వద్దకు చేరుకొని,చెట్టు చుట్టూరా ప్రదక్షిణాలు చేస్తూ, ధారాలతో బంధనాలు చేశారు. భర్త ,కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని,అందరు బాగుండాలని కోరుకుంటూ... ప్రత్యేక పూజలు చేశారు .ఆలయ పూజారమ్మ వట సావిత్రి మహత్యం గురించి కథను చదివి వినిపించారు.అనంతరం మహిళలంతా ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకున్నారు



# కృష్ణయ్య.. అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదు

## -ఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్

సమయజ్యోతి న్యూస్ హైదరాబాద్

కృష్ణయ్య అంటే మా అందరికీ అభిమానం. ఆయన నిన్న బీసీ సంఘాలతో జరిగిన సమావేశంలో జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లను అమలు చేయకుంటే రాష్ట్రాన్ని రణరంగం చేస్తామని వ్యాఖ్యనిస్తున్నారని ఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ పేర్కొన్నారు. ఆయన హైదరాబాదు గాంధీభవన్లో బుధవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. కృష్ణయ్య ఆయన నాలుగు దశాబ్దాలుగా బీసీల హక్కుల కోసం పోరాటం చేస్తున్నారు. అటువంటి వ్యక్తికి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఏవిధంగా సాధించాలి అనే విషయంలో అవగాహన లేదా?. ఉండి కూడా బీసీలను మోసం చేయడానికి బీజేపీ ఎంపీగా ఆయన పార్టీని సమర్థించడానికి ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నట్లుగా ఉంది. రాహుల్ గాంధీ బీసీల కులగణన కోసం పోరాడారు. 1931 తర్వాత దేశంలో కులగణన జరగలేదు. అందుకే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో బీసీలకు దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలనే ఉద్దేశంతో కులగణన చేయాలని డిమాండ్ చేసి బీసీలను చైతన్యం చేశాడు. కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట మేరకు దేశంలోని తొలిసారిగా తెలంగాణలోకి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత పకడ్బందీగా కులగణన చేసింది. గతంలో బీహార్లో చేసినప్పటికీ తెలంగాణ మాదిరిగా చేయలేదు. తెలంగాణ మాదిరిగా బీజేపీ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లో కులగణన ఎందుకు చేయలేదో కృష్ణయ్య, సమాధానం చెప్పాలి. రాహుల్ గాంధీ ఒత్తిడి మేరకే కేంద్రం జనగణనలో కులగణన చేస్తామని ప్రకటించింది. ప్రధాని బీసీ అని చెప్పుకుంటాడు. కానీ బీసీలకు అన్యాయం చేస్తుండు. మీరన్నట్లు జీవో ఇవ్వడం చిన్న పని. ఆవిధంగా జీవో ఇస్తే అది న్యాయ స్థానం ముందు నిలబడుతుందా?. ఆవిషయం మీకు తెలియదా?. రిజర్వేషన్ల పరిమితి 50 శాతం మించవద్దు అని సుప్రీం కోర్టు పలు సందర్భాల్లో తీర్పునిచ్చింది. ఇందిరా సాహ్నీ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1992), మరాఠా రిజర్వేషన్ కేసు (2021), ఎం.నాగరాజ్ కేసు (2006), జార్నీల్ సింగ్ యూనియన్ ఆఫ్ ఇండియా (2020), కె.కృష్ణమూర్తి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా 2010, సురేష్ మహజన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మధ్యప్రదేశ్ కేసుల్లో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులు మీకు తెలియవా. ఇవన్నీ తెలిసి కూడా జీవో ద్వారా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేయడం బీసీలను మోసం చేసినట్లు కాదా? అని ప్రశ్నించారు.



# జిల్లాలో సాగు, తాగు నీటి సరఫరా వివరాలు

## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

జిల్లాలో సాగు, తాగు నీటి సరఫరా వివరాలు వివరించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వివరించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కేంద్ర అధికారులతో కలిసి ప్రధానమంత్రి కృషి సంచాన్ యోజన, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో పీ.ఎం.కే.ఎస్.వై క్రింద చేపట్టిన వివిధ ప్రాజెక్టు పనుల పురోగతి వివరాలు, మిషన్ భగీరథ, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టు వివరాలను రెండు రోజుల గ్రౌండ్ ఇన్స్పెక్షన్ పర్యటన నిమిత్తం విచ్చేసిన కేంద్ర అధికారులు సెంథిల్ రాజన్ జాయింట్ సెక్రెటరీ , టెక్నికల్ టీం లకుపవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పాత ప్రాజెక్టుల చివరి ఆయకట్టు పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుంచి ఇందిరమ్మ ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా సిరిసిల్ల జిల్లాలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు 85 శాతం ఆయకట్టు సృష్టించడం జరిగిందని అన్నారు. 333 కిలో మీటర్ల డిస్ట్రిబ్యూషన్ కేనాల్స్ నిర్మించాల్సి ఉండగా 280 కిలో మీటర్ల పనులు పూర్తి చేశామని అన్నారు. 2008 రేట్ల ప్రకారం కాంట్రాక్టు ఉన్నందున పనులు చేపట్టెందుకు గుత్తేదార్లు ఆసక్తి చూపడం లేదని అన్నారు. పెండింగ్ ఉన్న 99 హెక్టార్ల భూ సేకరణ పూర్తి చేసేందుకు, పనులు పూర్తి చేసి చివరి ఆయకట్టు సృష్టించేందుకు కేంద్ర ప్రభుత్వం



నుంచి సహకారం అందించాలని కలెక్టర్ కోరారుఎస్సారెస్పీ ప్రాజెక్టు తర్వాత జిల్లాలో రెండవ పంట కూడా వరి అధికంగా పండు తుందని, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వమే మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేస్తున్నందున రైతుకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరిందని అన్నారు. డిసెంబర్ 2026 నాటికి ఈ ప్రాజెక్టు చివరి ఆయకట్టు పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని, భూ సేకరణ, పెండింగ్ డిస్ట్రిబ్యూషన్ కేనాల్ పనులకు నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ కోరారు.కాళేశ్వరం ప్రాజెక్టు క్రింద ప్యాకేజీ 9 క్రింద మిడ్ మానేరు రిజర్వాయర్ నుంచి టన్నెల్ , లిఫ్ట్ ద్వారా మలక్ పేట్ రిజర్వాయర్ నింపుతామని, వీటి కాల్వల క్రింద ఎల్లారెడిపేట, మరో 2 మండలాల సాగు నీరు అందుతుందని, ఇక్కడ పెండింగ్ డిస్ట్రిబ్యూషన్ కేనాల్స్ పనులకు కూడా కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని అన్నారు. సమావేశం పిదప జిల్లా కలెక్టర్, కేంద్ర అధికారుల బృందంతో కలిసి మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, నీటి పారుదల ప్రాజెక్టులు క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు.అనంతరం మిషన్ భగీరథ అధికారులతో జిల్లాలోని ముస్తాబాద్ మండలం కొండాపూర్, మొర్రాయిపల్లి గ్రామాలలో నీటి ట్యాంకులు, గ్రిడ్ ద్వారా నీటిని సరఫరా చేసే విధానాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మిషన్ భగీరథ అధికారులు నీటి సరఫరా విధానాన్ని క్లుప్తంగా వారికి వివరించారు. నీటి సరఫరా వివరాలు నమోదు చేసే రిజిస్టర్లను పరిశీలించారు.

ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, నీటి పారుదల శాఖ ఇంజనీర్లు , మిషన్ భగీరథ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దేగమ భూ భారతి అవగాహణ సదస్సు

సమయజ్యోతి న్యూస్ జూన్ 11 బజార్ హత్నూర్

బజార్ హత్నూర్ మండలం లోని దేగ ము గ్రామాలలో భూ భారతి అవగాహణ సదస్సు నిర్వహించారు లో భూములకు సంబంధిచిన సమస్యలు పరిష్కారం చేసుకోవచ్చు అని తహశీల్దార్ కె శ్యామ్ సుందర్ తెలిపారు కార్యక్రమంలో తహశీల్దార్ కె శ్యాంసుందర్ డి టీ హీరాలాల్ ఆర్ ఐ లు రాథోడ్ నూర్ సింగ్ సంజీవ్ జూనియర్ అసిస్టెంట్ రమేష్ రికార్డు అసిస్టెంట్లు ఆశతాయి వికాస్ గౌతం ప్రజలు పాల్గొన్నారు




# పర్యటించిన జల్ జీవన్ మిషన్ ముఖ్య నోడలాధికారి

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

ముస్తాబాద్ మండలం కొండాపూర్, మొర్రాయిపల్లి గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ జల్ జీవన్ మిషన్ చీఫ్ నోడల్ ఆఫీసర్ సింతిల్ రాజన్, నిరంజన్ కేంద్ర ప్రతినిధులు, మిషన్ భగీరథ పథకం క్షేత్ర స్థాయిలో పనితీరును పరిశీలించారు. గృహాలకు వ్యక్తిగత గృహ కుళాయి కనెక్షన్ల ద్వారా సురక్షిత తాగునీటి సరఫరాను పరిశీలించారు. కార్య క్రమంలో డిఆర్డిఓ శేషాద్రి, గ్రిడ్ మిషన్ భగీరథ ఈఈలు, డీఈలు, ఎంపీడీవో బీరయ్య, కార్యదర్శులు పాల్గొన్నారు.



# చిన్నచింతకుంట లో ఘనంగా ఎరువాక పౌర్ణమి వేడుకలు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి చిన్నచింతకుంట మహబూబ్ నగర్ జిల్లా.

చిన్నచింతకుంట మండల కేంద్రంలో ఎరువాక పౌర్ణమి నీ పురస్కరించుకొని మాజీ సర్పంచ్ జె. విజయ మోహన్ గౌడ్ ఎద్దులకు బొట్టు పెట్టి ర్యాలీని ప్రారంభించారు.రైతులు ఊర్లోని వారి వారి ఎద్దులను, బండ్లను సుందరంగా అలకరించుకొని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి గ్రామ పురవీధుల గుండా ర్యాలీగా తిరిగారు.ఎరువాక పౌర్ణమి రోజున మాజీ సర్పంచ్ గోపాలమ్మ పుట్టిన సందర్భంగా వారి కుమారుడు మాజీ సర్పంచ్ జె.విజయ మోహన్ గౌడ్ ఎరువాక తాడు తెంపిన బందెలు రాజు కు 5,116 రూపాయల ను నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుర్వ రమేష్, మెడికల్ ఎస్. వెంకటేష్,నంబీ రాజు, వజీర్ బాబు, బత్తుల బాలరాజ్, మద్దూరు రాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# అమరచింత లో ఘనంగా ఎరువాక పౌర్ణమి వేడుకలు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.

అమరచింత మండల కేంద్రంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా వృషభ రాజులు ఎద్దులను సుందరంగా రంగుల తో అలంకరించి వాటికి బొట్టు పెట్టి పూజ చేసి ఎడ్ల బండ్లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం దశమి కట్ట వద్ద ఏరువాక తాడు తెంచేందుకు రైతులు పోటీ పడ్డారు. ఈ పోటీలలో గొల్ల రామకృష్ణ ఏరువాక తాడు తెంచి విజేతగా నిలిచారు. ఏరువాక తాడును తెంచిన రైతును శాలువాతో సన్మానించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెర్వ రాజు మాజీ ఎంపీటిసి, మాజీ కౌన్సిలర్ డాక్టర్ మంగ లావణ్య ఆంజనేయులు, మాజీ వార్డు మెంబర్ క్యామ భాస్కర్, ఎర్ర సత్యనారాయణ, వినోద్ తో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సాక్షి కార్యాలయం పై దాడులు, కొమ్మినేని శ్రీనివాస్ అరెస్ట్ కి -నిరసన జ్వాలలు

## ఆదిలాబాద్ లో జర్నలిస్టు సంఘాల ధర్నా

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా సాక్షి కార్యాలయాలపై విధ్వంసకరమైన ధాడులు జరగడం మరియు సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాస్ రావును అరెస్టు చేయడాన్ని తప్పుపడుతూ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్ లో జర్నలిస్టు జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేపట్టారు.జర్నలిస్టులంతా నల్ల బ్యాడ్జీలు ధరించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ధమనకాండకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని,జర్నలిస్టు సంఘాల నాయకులు మాట్లాడారు.




# ప్రైవేట్ చదువులు ఫీజుల నియంత్రించాలి

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

పోటీ పరీక్షలకు కోచింగ్ ఇస్తారనే కారణం చూపుతూ ప్రైవేట్ పాఠశాలలు ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్న ఫీజులను ప్రభుత్వం నియంత్రించాలని బీసీ యువజన సంఘం జాతీయ కార్యదర్శి ఈడుగురాల సురేష్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిగురు వెంకన్న, పాకాల శ్రీకాంత్ గౌడ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మహీపాల్, కుంట శ్రీను, వినయ్ పాల్గొన్నారు.



# చికిత్స కోసం 75 వేల ఎల్ఓసి అందజేత

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్

ఆర్మూర్ నియోజకవర్గం డొంకేశ్వర మండలం గాదేపల్లి వాసి బద్దం మల్కన్న చికిత్స కోసం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి 75 వేల ఎల్ఓసిని అందజేశారు. మల్లన్న కుటుంబీకులు వినయ్ కుమార్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల మోత

## ఆందోళనలో తల్లిదండ్రులు

**నిజామాబాద్,జూన్11(సమయజ్యోతి):**

జూన్ అంటేనే మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఈ నెలలోనే విద్యాసంస్థలు ప్రారంభమవుతాయి. ఈ నెల 12 నుంచి కొత్తవిద్యాసంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో పిల్లల చదువుకు పెట్టే ఖర్చులపై తల్లిదండ్రులు బేరీజు వేసుకుంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఇప్పటికే ఫీజుల వసూల్లు, పుస్తకాల కొనుగోళ్లు పూర్తయ్యాయి. డ్రెస్సులు, షూస్ వంటి కొనుగోళ్లు కూడా ముందే కానిచ్చేశారు. ప్రైవేట్ స్కూళ్లకు పిల్లలను పంపే తల్లిదండ్రులు ఇప్పటికే పిల్లలకు బడ్జెట్ కేటాయించుకోవాల్సి వచ్చింది. కొత్తగా అడ్మిషన్ తీసుకునేవారు ప్రైవేటు విద్యాసంస్థలు వసూలు చేస్తున్న అడ్మిషన్, డొనేషన్ ఫీజులు చూసి జంకుతున్నారు. ఇదివరకే చదువుతున్న విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం తదితర వస్తువుల కొనుగోలుతో తల్లిదండ్రులకు జేబులకు చిల్లుపడనుంది. దీంతో 'వామ్మో జూన్' అంటూ తలపట్టుకుంటున్నారు. ఒక వైపు తమ పిల్లలను ఏ పాఠశాలలో చేర్పించాలి, ఏయే స్కూల్‌లో ఏ స్థాయి ఫలితాలు వచ్చాయి, తదితర అంశాలపై తల్లిదండ్రులు విశ్లేషించుకోవడం కూడా పూర్తయ్యింది. జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్లు, కళాశాలల్లో ఫీజులు చుక్కలనంటుతున్నాయి. బుక్స్, యూనిఫాం, పెన్నులు, పెన్సిల్ ఇతరాత్ర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. పేద, మధ్య తరగతి కుటంబీకుల జేబులకు చిల్లుపడే మాసం వచ్చేసింది. జిల్లావ్యాప్తంగా సుమారు 600 పైగా ప్రైవేట్ పాఠశాలల్లో వాటి విద్యాప్రమాణాలు, ఇతర అంశాలతో కూడిన స్థాయిని బట్టి ఏడాదికి రూ.10 వేల నుంచి మొదలుకొని రూ.లక్షకు పైగా ఫీజులున్నాయి. అందులోనూ ఐఐటీ, ట్యూషన్, సాంస్కృతిక, కరాటే తదితర అంశాలు నేర్పించేందుకు అదనంగా రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు ప్రైవేట్ స్కూళ్లు వసూలు చేస్తున్నాయి. వీటిలో కొన్ని తోకల పేరుతో 1వ తరగతికే రూ.లక్షల్లో వసూలు చేయడం విశేషం. కొన్ని పాఠశాలలైతే నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. అప్పు చేసైనా ప్రైవేట్ స్కూల్ అనేది వేళ్లానుకోవడంతో దిగువ, మధ్య తరగతి జనం కూడబెట్టుకున్న దానికి మరికొంత అప్పు చేసి పిల్లలను కార్పొరేట్ స్కూళ్లలో చేర్పిస్తున్నారు. మరోవైపు వానాకాలం సీజన్ మొదలవ్వడంతో రైతులు పెట్టుబడుల కోసం తిప్పలు పడుతున్నారు. విత్తనాలు, ఇతర ఖర్చులకు డబ్బుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూనే బ్యాంకర్ల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. దీంతో ఈనెల ఎలా గట్టేక్కుతుందా అని ప్రజలు ఆందోళన చెందు తున్నారు. ఏటా రైతులకు వానాకాలం సీజన్ భారంగా మారుతోంది. ఈ యాసంగి పంటలు పండినా ధాన్యం డబ్బు చేతికి రాని దైన్య స్థితిలో రైతులు ఉ న్నారు. వ్యవసాయ పనులూ అంతంతే. ఇతరత్రా కూలీ పనులు దొరక్క గ్రామీణుల్లు ఉపాధి పనులకు వెళ్లినా కొద్ది రోజులుగా డబ్బులు అందక వారి పరిస్థితి గందరగోళంగా ఉంది. మండుతున్న ఎండల్లో ఉపాధి పనులకు వెళ్తే రూ.200 నుంచి రూ. 250 వరకు దక్కడం లేదు. ఈ పరిస్థితుల్లో ఖరీఫ్‌నకు సంబంధించి ఎరువులు, విత్తనాల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకుల్లో సరిపడా రుణాలు లభించక అప్పు చేయక తప్పని పరిస్థితి నెలకొంది. పిల్లల చదువు, వ్యవసాయ ఖర్చులు అంచనా వేయలేని స్థితి ఏర్పడడంతో పేద, మధ్య తరగతి ప్రజల్లో ఆందోళన నెలకొంది.

# స్థానిక ఎన్నికల కోసం ఎదురుచూపు

## బిఆర్ఎస్ సత్తా చాటుతుందన్న ధీమా

**కరీంనగర్,జూన్11(సమయజ్యోతి):**

స్థానిక ఎన్నికల కోసం బిఆర్ఎస్ క్యాడర్ ఎదురు చూస్తోంది. ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తున్నారు. ఇప్పటికైతే పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నా, స్థానిక ఎన్నికల్లో మా÷-రం ప్రభావం చూపుతామని స్థానిక నేతలు ధీమాగా ఉన్నారు. ఉత్తర తెలంగాణ ఎప్పుడూ బిఆర్ఎస్‌కు కంచుకోటగా ఉండేది. మెదక్ ఇక చెప్పాల్సిన పనిలేదు. అయితే బిఆర్ఎస్ స్వయంకృతం కారణంగా ఆ పార్టీ ఎక్కడా ఉనికి లేకుండా పోతోంది. గత పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తరవాత ఇప్పుడుమరింత ప్రాభవాన్ని కోల్పోయింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను నిలబెట్టక పోవడంతో పార్టీ కేడర్‌లో నిస్తేజం ఆవరించింది. ప్రజాందోళనల మాట ఎలా ఉన్నా కనీస కార్యక్రమాలు కూడా సాగడం లేదు. మరో మూడున్నరేళ్ల వరకు దానికి భవిష్యత్ లేనట్లుగానే భావించాలి. కరీంనగర్ మేయర్, జగిత్యాల ఎమ్మెల్యే ఇలా ఒక్కొక్కరుగా బిఆర్ఎస్‌ను వీడారు. నిజానికి కరీంనగర్ బీఆర్ఎస్‌కి కంచుకోట. టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి ప్రతి ఎన్నికలో సత్తా చాటింది. అంతే కాకుండా కరీంనగర్‌ని, బీఆర్ఎస్‌ను విడదీయలేని పరిస్థితి. ఇక్కడ నెగ్గితే తెలంగాణ అంతా పాజిటివ్ ఫలితాలు వస్తాయనే సెంటిమెట్ ఉండేది. 2019 ఎన్నికల నుంచి బీఆర్ఎస్ కంచుకోటకి బీటలు వారుతున్నాయి. పార్లమెంటు ఎన్నికలలొ కనీసం పోటీ కూడా ఇవ్వకుండా మూడవ స్థానానికే పరిమితం కావడం గమనార్హం. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గులాబీ పార్టీ అనుకూల ఫలితాలు సాధించింది. తెలంగాణ ఉద్యమ సమయంలొ జరిగిన ఉప ఎన్నికలలో గులాబిజెండా రెపరెపలాడింది. తెలంగాణ ఆవిర్భావం తరువాత జరిగిన రెండు అసెంబ్లీ ఎన్నికలలో క్లీన్‌స్వీప్ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలలో తొంభై ఐదు శాతానికి పైగా ఫలితాలు సాధించింది. ఈజిల్లాలొ బీఆర్ఎస్‌కు ఇక తిరుగులేదన్న సమయంలో 2019 ఎన్నికలలో బిఅర్ఎస్ కి మొదటిషాక్ తగిలింది. తరువాత 2023 అసెంబ్లీ ఎన్నికలలో అనుకూలమైనా ఫలితాలు సాధించలేక పోయింది. కనీసం ఎంపి ఎన్నికలలొ గట్టి పోటి ఇస్తామని నేతలు భావించారు, ఈ ఎన్నికలతొ పార్టీ బలోపేతం అవుతుందని అంచనాలు వేసుకున్నారు. పోటి మాట ఏమో గాని మూడవస్థానానికే పరిమితమై బిఅర్ఎస్ శ్రేణులను తీవ్ర నిరాశకి గురి చేసింది. రాష్ట్రంలో ఒకటో రెండో సీట్లు బిఅర్ఎస్ గెలిస్తే అది కరీంనగర్‌లోనే గెలుస్తుందని నేతలు భావించారు. కానీ వ్యతిరేక ఫలితాలు వచ్చాయి?ఇక్కడ పార్టీ గట్టిగా ఉన్న కనీసం రెండవ స్థానంలో కూడా నిలబడలేదు. కరీంనగర్ పార్లమెంటు ఫరిధిలో ఏడు అసెంబ్లీలలో ఎక్కడ కూడా పోటీ ఇవ్వలేక పోయింది?. బిఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఅర్ ప్రాతినిథ్యం వహిస్తున్న సిరిసిల్లలో కూడా అదే పరిస్థితి కనిపించింది. మాజీ మంత్రి గంగుల కమలాకర్ ప్రాతినిథ్యం వహిస్తున్న కరీంనగర్ అసెంబ్లీలొ కనీస ఓట్లు కూడా సాధించలేక పోయింది. మూడవస్థానానికే పరిమితం అయ్యింది. బిఅర్ఎస్ ఎమ్మెల్యే ఉన్న హుజురాబాద్ లోకూడా మూడవస్థానానికే పరిమితం అయ్యింది. ఒకప్పుడు క్యాడర్,లీడర్ లతో బలంగా ఉన్న బిఅర్ఎస్ ఇప్పుడు మూడవస్థానానికే పరిమితం కావడంతో క్యాడర్ అంతా అయోమయానికి గురి అవుతుంది. అయితే ఇది తాత్కలిక అపజయమేనని,స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా ఏమిటో చూపిస్తామని బిఅర్ఎస్ నేతలు అంటున్నారు. ఇప్పటి నుంచే స్థానిక ఎన్నికల కోసం నేతలు ఎదురు చూస్తున్నారు. దేశంలో 75 ఏళ్లలో ఏ రాష్ట్రం సాధించని విజయాలను తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం సాధించిందని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పేర్కొన్నారు. అస్తిత్వం కోసం 60ఏళ్లు పోరాడిన తెలంగాణ నేల.. బిఆర్ఎస్ హయాంలో అభివృద్ధిలో శిఖరాగ్రానికి చేరిందన్నారు. తొమ్మిదిన్నరేదేళ్ల స్వల్ప కాలంలోనే ఆర్థిక వృద్ధి, తలసరి ఆదాయం పెరుగుదల, విద్యుత్ సరఫరా, తాగు, సాగునీటి సదుపాయం కల్పన, ప్రజాసంక్షేమం, పారిశ్రామిక, ఐటీ రంగాల ప్రగతిలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. కఠినమైన, పటిష్టమైన ఆర్థిక క్రమశిక్షణతో ఆదాయ వనరులను పెంచుకుంటూ 2014 నుంచి 2023 వరకు దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో జలవిప్లవం, హరిత విప్లవం, క్షీర విప్లవం, నీలి విప్లవం, గులాబీ విప్లవాలతో దేశానికి ఆదర్శంగా నిలిచామని చెప్పారు. పల్లె ప్రగతికి నేరుగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇస్తుంటే అభివృద్ధి పనులు జరిగాయని పేర్కొన్నారు. ఈ అభివృద్ధిని ముందుకు తీసుకుని వెళ్లడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని అన్నారు.

# రాజగోపాల్ రెడ్డి అభిమానుల ఆందోళన

## మంత్రి పదవి రాకపోవడంపై నిరసనలు

## పదవులకన్నా ప్రజలే ముఖ్యమన్న రాజగోపాల్

**నల్గొండ,జూన్11(సమయజ్యోతి):**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడంతో ఆయన అభిమానులు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ తీరుపై మండిపడ్డారు. కావాలనే పదవి రాకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ క్రమంలో చండూరులో ఇద్దరు యువకులు వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకుంటే.. తాము వాటర్ ట్యాంక్‌పై నుంచి దూకేస్తామంటూ వారు బెదిరించారు. దీంతో స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వాటర్ ట్యాంక్ వద్దకు చేరుకుని.. వారిని కిందకు దింపేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు తనకు మంత్రి పదవి రాకపోవడంపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన ఎక్స్ ఖాతా వేదికగా బుధవారం స్పందించారు. కొత్తగా మంత్రి పదవులు పొందిన ఎమ్మెల్యేలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకీ ఆయన ఏమన్నారంటే.. తెలంగాణ కేబినెట్‌లో నూతనంగా నియమితులైన మంత్రులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ప్రజలకు సేవ చేయడంలో వారికి సంపూర్ణ విజయం కోరుకుంటున్నాను. నాకు రాజకీయాలు అంటే పదవులు గానీ, అధికారాలు గానీ కాదు. ప్రజల పట్ల నా నిబద్ధత, తెలంగాణ పునర్నిర్మాణం పట్ల నా కలలే నాకు ప్రేరణగా నిలిచాయి. అదే కారణంగా నేనే తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాను. ఈ రోజు నేను మంత్రిగా లేక పోయినా, పార్టీని బలపరిచే ప్రయత్నాల్లో, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతాను. ప్రజల సమస్యలు వినడంలో, వారి హక్కుల కోసం పోరాడడంలో, వారి గొంతుకను ప్రభుత్వం వరకు తీసుకెళ్లడంలో నేను ఎప్పటికీ ముందుంటాను. నా రాజకీయ ప్రయాణం ఇక్కడితో ఆగదు. కొన్నిసార్లు, పదవి లేకుండానే ప్రజల మధ్య పని చేసే అవకాశం ఎంతో శక్తివంతంగా మారుతుంది. అదే మార్గాన్ని నేను ఎంచుకున్నానన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. తన కేబినెట్‌ను ఇటీ-వల పునర్వ్యవస్థీకరించారు. ఈ నేపథ్యంలో ముగ్గురు కొత్త వారికి ఆ కేబినెట్‌లో చోటు కల్పించారు. అయితే ఈ కేబినెట్‌లో తమకు చోటు దక్కుతోందంటూ పలువురు సీనియర్ ఎమ్మెల్యేలు ఆశించారు. కానీ వారికి చోటు దక్కలేదు. ఈ నేపథ్యంలో వారంతా తీవ్ర నిరాశ చెందారు. ఆ క్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్‌తోపాటు- మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు.. సదరు ఆశావాహుల ఇళ్లకు వెళ్లి బుజ్జగించిన సంగతి తెలిసిందే. ఇక ఈ జాబితాలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం ఉన్నారు. ఆయన కూడా తీవ్ర నిరాశకు గురయ్యారు. ఆయన్ని సైతం పార్టీ పెద్దలు బుజ్జగించినట్లు- సమాచారం. అదీకాక రేవంత్ రెడ్డి కేబినెట్‌లో పలువురు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. ఈ నేపథ్యంలో సామాజిక వర్గాల సమీకరణాల దృష్ట్యా వివిధ వర్గాల వారికి ఈ కేబినెట్‌లో చోటు- కల్పించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. అందులోభాగంగా వివిధ సామాజిక వర్గాలకు చెందిన ముగ్గురికి కేబినెట్‌లో చోటు- కల్పించింది. ఇంకోవైపు రేవంత్ రెడ్డి కేబినెట్‌లో మరో మూడు మంత్రి పదవులను భర్తీ చేయాల్సి ఉంది. వాటిని భవిష్యత్తులో భర్తీ చేసే అవకాశముందని పార్టీ వర్గాల్లో ఒక చర్చ అయితే నడుస్తోంది.

# కారును ఢీకొన్న బస్సు-ముగ్గురు వ్యక్తుల మృతి

**రంగారెడ్డి,జూన్11(సమయజ్యోతి):**

రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని మాల్ వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నాగార్జునసాగర్ రహదారిపై కారును బస్సు ఢీకొట్టిన ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులను మహబూబ్‌నగర్‌కు చెందిన సాయితేజ, పవన్, రాఘవేంద్రగా గుర్తించారు. వీరంతా ఉద్యోగాలు చేస్తూ హైదరాబాద్‌లో నివాసముంటున్నారు. మంగళవారం ఏడుగురు స్నేహితులు నాగార్జునసాగర్ పరిధిలోని వైజాగ్ కాలనీకి విహారానికి వెళ్లారు. అర్ధరాత్రి తిరుగు ప్రయాణంలో మాల్ వద్ద వీరి కారును బస్సు ఢీకొంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేర్పరితనం ఉంటేనే రాణింపు ! (ఆధ్యాత్మికం )

**తిరుమల,జూన్11(సమయజ్యోతి):**

జీవితంలో నేర్పరితనం అవసరం. నేర్పు లేకుంటే మనుగడ సాగించడం కష్టం. ఔషధ సేవనంతో రోగవిముక్తి పొందవచ్చు. కాని, శత్రు విముక్తికి ఎలాంటి ఉపాయమూ లేదు.'అపకారికి ఉపకారము నెపమెన్నక సేయువాడు నేర్పరి' అన్నాడు సుమతీ శతకకారుడు. అంతటితో శత్రుత్వ నశిస్తుందనలేదు. నేర్పుగా ఎలా జీవించాలో చెప్పాడంతే. నేర్పు అంటే దుష్పరిణామాల నుంచి ఉపాయంగా తప్పించుకోవడం. పాము పడగవిప్పి కాటు వెయ్యాలని మీదకు దూకుతుంటే పాములు పట్టేవాడు ఎలా తప్పించుకుంటాడు? చివరకు పాము తలను దొరకబుచ్చుకుంటాడు... అదీ నేర్పు అంటే ఇలాంటి నేర్పు పొందాల్సిన అవసరం కల్పించే వాడే శత్రువు. మనకు కలిసివచ్చే కాలంలో సిరిసంపదలు, పేరు ప్రఖ్యాతులు వస్తే అకారణ శత్రువులు ఏర్పడతారు. డబ్బుతో పాటే మనలను వ్యతిరేకించే వారు పెరుగుతారు. అసూయాపరులు మనవైపే చూస్తుంటారు. వీరు ఎంత లౌక్యులంటే వారి చూపుల్లో గాని, ప్రవర్తనలోగానీ ఎక్కడా వారి క్షుద్రభావాలు వెల్లడి కావు. పంచదార పలుకులతో మనల్ని ప్రలోభ పెడతారు. పైకి మిత్రులు, ఆత్మీయులు. లోపల అసూయ లావా కుతకుతలాడుతున్న అగ్నిపర్వతాలు. అవకాశం లభిస్తే మొదటి అపకారం వీళ్లే చేస్తారు. చాటున మన గురించి తీవ్రమైన దుష్ప్రచారం చేస్తారు. మనల్ని ఏకాకుల్ని చేయడానికి మిత్ర, బంధువర్గాల్లో మనకున్న మంచి పేరు చెడగొట్టడానికి శతథా యత్నిస్తారు. సోమరిపోతు, నిద్రాప్రియుడు కూడా ఇంట్లోకి పాము ప్రవేశించిందనగానే అప్రమత్తమై వేయికళ్లతో పాము జాడల కోసం వెతుకుతాడు. కనిపించగానే వెర్రి ఆవేశంతో కర్రదెబ్బలు కొడతాడు. ఇక్కడ పామే శత్రువు. దాన్ని చంపకపోతే అది మనల్ని చంపేస్తుంది. అలాగని దానికి నేర్పరితనం కూడా అవసరమే. ఇది ఒంటబట్టిన వారు జీవితంలో నెగ్గుకు రాగలరు.

# సమిష్టి పోరాటంతోనే తెలంగాణ ఏర్పాటు

## ఏ ఒక్కరి వల్లనో రాష్ట్రం ఏర్పడలేదు

## మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్

**ములుగు,జూన్11(సమయజ్యోతి):**

కేసీఆర్ ఒక్కడితో తెలంగాణ రాలేదని, తామంతా పోరాడితేనే సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్ అన్నారు. మేమందరం పార్లమెంటులో కొట్లాడితే తెలంగాణ వచ్చిందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలో మరో 25 ఏళ్ల పాటు కాంగ్రెస్‌ను నిలబెట్టాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తోందని అన్నారు. ములుగు జిల్లాలో జరిగిన ఇందిరమ్మ మహిళ పట్టాల పంపిణీ కార్యక్రమం సభ రాజకీయ వ్యాఖ్యలతో హాట్ టాపిక్‌గా మారింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు, ఎంపీ బలరాం నాయక్, ఇతర నాయకులు పాల్గొన్నారు.అయితే, ఈ సభలో ఎంపీ బలరాం నాయక్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గిరిజన యూనివర్సిటీకి ప్రహరీ గోడ నిర్మాణం కోసం నిధులు వస్తున్నాయి. మొత్తం 800 కోట్ల నిధులు తీసుకువస్తున్నాం అని అన్నారు. మారుమూల గ్రామాలకు బ్రిడ్జిలు నిర్మించేందుకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అలాగే ఆయన హరితహారం పథకంపై సంచలన వ్యాఖ్యలు చేస్తూ.. హరితహారం పేరుతో హరీష్ రావు 35 వేల కోట్ల రూపాయలు తినేశారు. నేను దీనిని నిరూపించగలను, హరీష్ రావు సిద్ధమా..? అంటూ సవాల్ విసిరారు. పైసలు తిన్నందువల్లే కేసుల్లో తిరుగుతున్నారు అంటూ విమర్శలు గుప్పించారు. అకాగే తెలంగాణ ఏర్పాటుపై కూడా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ.. అందరం కలసి కొట్లాడితేనే తెలంగాణ వచ్చిందన్నారు. ఇదేదో కెసిఆర్ కొట్లాడితేనే రాలేదన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ.. ములుగు జిల్లాలోని నా పరిధిలో ఉన్న రెండు మండలాలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత సీతక్కదే అని స్పష్టం చేశారు. అలాగే ప్రజలకు ప్రస్తుతం మార్కెట్ ధర రూ.60 ఉన్న సన్నబియ్యం ఉచితంగా అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ సామాజిక సంకల్పానికి నిదర్శనమని అన్నారు.

# మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి

## రిసార్టులో పార్టీపై ఎస్‌వోటి పోలీసుల దాడి

## గాయని మంగ్లీపై కేసు నమోదు

**రంగారెడ్డి,జూన్11(సమయజ్యోతి):**

సింగర్ మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి లభ్యమయ్యాయి. పుట్టినరోజు సందర్భంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఈర్లపల్లి శివారులోని రిసార్టులో స్నేహితులకు మంగళవారం రాత్రి ఆమె పార్టీ ఇచ్చారు. ఈ వేడుకలకు సుమారు 50 మంది వరకు మంగ్లీ కుటుంబ సభ్యులు, స్నేహితులు హాజరయ్యారు. వీరిలో సినీ పరిశ్రమకు చెందిన వారు కూడా ఉన్నట్లు సమాచారం. ఈక్రమంలో రాత్రి 2 గంటల సమయంలో ఎస్‌వోటీ పోలీసులు రిసార్టుపై దాడులు చేశారు. పార్టీకి వచ్చిన వారిలో 48 మందికి గంజాయి పరీక్షలు నిర్వహించగా 9 మందికి పాజిటివ్ వచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో వారిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ క్రమంలో సింగర్ మంగ్లీపై కేసు నమోదు అయింది. అనుమతి లేకుండా బర్త్‌డే పార్టీ నిర్వహించిన కారణంతో పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. మంగ్లీ తన పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం రాత్రి చేవెళ్ల త్రిపుర రిసార్ట్‌లో తన స్నేహితులకు పార్టీ ఇచ్చారు. ఈ పార్టీకి చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు సెలెబ్రిటీలు కూడా వెళ్లారు. దివి, కాసర్ల శ్యామ్, రచ్చ రవి, సింగర్ ఇంద్రావతి పార్టీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో పోలీసులు రిసార్ట్‌పై దాడులు నిర్వహించారు. దామోదర్ అనే వ్యక్తి గంజాయి తీసుకుంటూ పట్టుబడ్డాడు. పోలీసులు అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. విదేశీ మద్యాన్ని సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనుమతి లేకుండా డీజే ప్లే చేసినందుకు డీజేను సీజ్ చేశారు. అనుమతి లేకుండా బర్త్ డే పార్టీ నిర్వహించినందుకు మంగ్లీపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగ్లీతో పాటు త్రిపుర రిసార్ట్ జీఎం శివరామకృష్ణపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు.

# అక్రమ మైనింగ్ కేసులో గాలికి ఊరట

## నాంపల్లికోర్టు తీర్పును సస్పెండ్ చేసిన హైకోర్టు

## గాలి సహా నలుగురికి బెయిల్ మంజూరు

**హైదరాబాద్,జూన్11(సమయజ్యోతి):**

ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్ధనరెడ్డితో పాటు,ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది. ఈ నలుగురికి నాంపల్లి సీబీఐ కోర్టు విధించిన ఏడేళ్ల జైలు శిక్షను సస్పెండ్ చేసింది. దేశం విడిచి వెళ్లరాదని, రూ.10 లక్షలు సొంత పూచీకత్తు సమర్పించాలని షరతు విధించింది. పదిహేనేళ్ల పాటు సుదీర్ఘంగా సాగిన ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో మే 6న నాంపల్లి సీబీఐ కోర్టు తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితులైన బి.వి.శ్రీనివాసరెడ్డి, గాలి జనార్ధనరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు ఒక్కొక్కరికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల చొప్పున జరిమానా విధించింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన రాజగోపాల్‌కు అదనంగా 4 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు. ఈ తీర్పును వీరు మైకోర్టులో సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు తాజా తీర్పుతో వీరికి ఊరట లభించింది. ఓఎంసీ కేసులో నిందితురాలైన ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి పిటిషన్‌పై విచారణను హైకోర్టు 19వ తేదీకి వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి నోటీసులు జారీ చేసింది.

# సర్కార్ బడుల్లోనూ కెజీ చదువులు

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,జూన్11(సమయజ్యోతి):**

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనూ ప్రైవేట్ తరహాలో ఎల్‌కేజి చదువులు అందుబాటులోకి రానున్నాయి. వాటికి దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే క్రమంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సర్కారు బడుల్లో ఒకటో తరగతి నుంచి చదువుకునే అవకాశం ఉండగా... ప్రైవేట్ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు నడుస్తున్నాయి. పిల్లలకు మూడేళ్లు నిండగానే తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. దానివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఏటేటా విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని భావిస్తున్న ప్రభుత్వం.. శిశు విద్యను ప్రారంభించాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా 210 పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులు నిర్వహించాలని ఆదేశాలిచ్చింది. 2025-26 విద్యా సంవత్సరానికి నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల్లో విద్యార్థులను చేర్చుకోవాలని డీఈవోలకు సూచించింది. దీంతో ఎంపికచేసిన పలు పాఠశాలల్లో ఈ తరగతులు వెంటనే అమల్లోకి రానున్నాయి. దీంతో తల్లిదండ్రులకు కూడా భరోసా ఏర్పడనుంది.

# పసిడి పతకాలు పట్టిన అమ్మాయిలు

**హైదరాబాద్,జూన్11(సమయజ్యోతి):**

హైదరాబాద్ జేఎన్‌టీ-యూ కాన్వకేషన్‌లో ఇద్దరు విద్యార్థినులు బంగారు పతకాలు సాధించారు. సంగారెడ్డికి చెందిన నవ్య కంప్యూటర్ సైన్స్‌లో, మంచిర్యాలకు చెందిన సుప్రియ సివిల్ ఇంజినీరింగ్‌లో ప్రతిభ చూపి 8 పసిడి పతకాలను కైవసం చేసుకున్నారు. ఒకరు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అసిస్టెంట్ ఇంజినీర్‌గా.. మరొకరు ప్రముఖ కంపెనీలో సాఫ్ట్‌వేర్‌గా ఉద్యోగాలు సాధించారు. ఎంచుకున్న రంగాల్లో ముందుకు సాగుతామని ఈ యువ ఇంజినీర్స్ తెలిపారు.

# గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తేయండి

## హైకోర్టును ఆశ్రయించిన నలుగురు అభ్యర్థులు

**హైదరాబాద్,జూన్11(సమయజ్యోతి):**

తెలంగాణలో గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని కోరుతూ హైకోర్టును పలువురు ఆశ్రయించారు. ఈ మేరకు నాలుగు పిటిషన్లు దాఖలయ్యాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా కేంద్రాల కేటాయింపు, మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని పలువురు అభ్యర్థులు గతంలో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. గత నెలలోనే ఈ పిటిషన్లపై వాదనలు జరిగాయి. పునర్మూల్యాంకనం చేయాలని లేదా మరోసారి మెయిన్స్ నిర్వహించాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోరారు. అభ్యర్థులు కేవలం అపోహపడుతున్నారని, నిపుణులతో మెయిన్స్ పత్రాల మూల్యాంకనం చేయించామని టీ-జీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గ్రూప్-1 నియామకాలు ఆలస్యమైతే ఎంపి-కై-న అభ్యర్థులు నష్టపోతారని పేర్కొన్నారు. వాదనలు విన్న న్యాయస్థానం గ్రూప్-1 నియామకాలపై స్టే విధించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయొచ్చని ఆదేశించింది. గ్రూప్-1 నియామకాలపై విధించిన స్టేను ఎత్తివేయాలని కోరుతూ గ్రూప్-1కు ఎంపికైన నలుగురు అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానంలో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. బుధవారం విచారణ సందర్భంగా స్టే వెకెట్ పిటిషన్లపై వాదనలు జరిగాయి. కౌంటరు దాఖలు చేయడానికి టీజీపీఎస్సీ, ఇతర న్యాయవాదులు సమయం కోరారు. విచారణను ఆలస్యం చేయొద్దని, దీని వల్ల ఎంపి-కై-న అభ్యర్థులకు ఇబ్బందులు ఉంటాయని హైకోర్టు తెలిపింది. వినిపించిన వాదనలే మళ్లీ వినిపించొద్దని, ఈనెల 30న పూర్తి స్థాయి వాదనలు వింటామని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

# గిరిజన జాతి మరింత జాగృతం కావాలి

## గిరిజన పుస్తకావిష్కరణలో కోదండరామ్

**హైదరాబాద్,జూన్11(సమయజ్యోతి):**

గిరిజన జాతి మరింత జాగృతం కావాలని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. 1961లో నాటి జనాభా గణన సందర్భంగా రిజిస్ట్రార్ ఆఫ్ ఇండియా ప్రచురించిన పుస్తకాన్ని తెలుగులో ప్రొఫెసర్ జాటోత్ రాజారాం, ఆంగ్లంలో ముదావత్ రామునాయక్ అనువదించారు. '1961లో బంజారా గిరిజనుల జీవనం' పుస్తకాన్ని బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ప్రొఫెసర్ ఎం.కోదండరాం ఆవిష్కరించి మాట్లాడారు. గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వ విధానాల రూపకల్పనకు 1961లో బంజారా గిరిజనుల జీవనం పుస్తకం ఎంతో దోహదపడుతుందన్నారు. బంజారాల జీవితాన్ని ప్రతిబింబించే ఆనాటి గిరిజనుల జీవన స్థితిగతులపై రూపొందించిన ఆంగ్ల మోనోగ్రాఫ్ ను నేటితరాలకు ఉపయోగపడేలా తెలుగులో అనువదించడం అభినందనీయ మన్నారు. గిరిజన జాతి జాగృతం కోసం ఇలాంటి పుస్తకాలు మరెన్నో రావాల్సిన అవసరం ఉందన్నారు. పుస్తక ప్రతులను ప్రభుత్వ అధికారులకు అందజేయాలని, అప్పుడు బంజారా గిరిజనుల జీవనం, వారి సంస్కృతి, సంప్రదాయాలు అందరికీ తెలుస్తాయని అన్నారు. కార్యక్రమానికి తెలంగాణ విద్యావంతుల వేదిక ప్రతినిధి డి.ఎస్.ఎస్.ఆర్. కృష్ణ అధ్యక్షత వహించగా తెలంగాణ రాష్ట్ర సేవాలాల్ సేన అధ్యక్షుడు అంగోత్ రాంబాబునాయక్, ప్రేమ్‌చంద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ టెట్ అర్హత పరీక్ష హాల్‌టిక్కెట్లు విడుదల

**హైదరాబాద్,జూన్11(సమయజ్యోతి):**

తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. జూన్ 18 నుంచి 30వ తేదీ వరకు జరగనున్న ఈ పరీక్షల హాల్‌టికెట్లను పాఠశాల విద్యాశాఖ అధికారులు బుధవారం సాయంత్రం వెబ్‌సైట్‌లో అందుబాటు-లో ఉంచారు. అభ్యర్థులు జర్నల్ నంబర్, పుట్టిన తేదీని ఎంటర్ చేసి హాల్‌టికెట్లు- డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. నిర్ణీత తేదీల్లో ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు సెషన్- 1; మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు జరుగుతాయి. జూన్ 18, 19, 24 (మొదటి షిప్టు), 28, 29, 30 తేదీల్లో పేపర్ -2 పరీక్షలు జరగనుండగా.. జూన్ 20, 23, 24 (రెండో షిప్టు), 27 తేదీల్లో పేపర్ -1 పరీక్షలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 15 నుంచి 30 తేదీ వరకు -టె-ట్‌కు దరఖాస్తులు ఆహ్వానించగా 1.83లక్షల దరఖాస్తులు వచ్చాయి. పేపర్ 1కు 63,261మంది, పేపర్-2కు 1,20,392మంది దరఖాస్తు చేసుకోగా.. రెండు పేపర్లకు దరఖాస్తు చేసినవారు 15వేల మంది వరకు ఉన్నట్లు- అధికారులు పేర్కొన్నారు.

# రఘువంశీ హత్యను అంగీకరించిన సోనమ్

## మా సోదరిని ఉరి తీయండన్న సోదరుడు

## రఘువంశీ కుటుంబాన్ని క్షమాపణలు కోరిన గోవింద్

**ఇండోర్,జూన్11(సమయజ్యోతి):**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మేఘాలయ హనీమూన్ హత్య కేసు దాదాపు ఓ కొలిక్కి వచ్చింది. తన భర్త రాజా రఘువంశీని తానే హత్య చేయించానని సోనమ్ అంగీకరించినట్టు సమాచారం. తన భర్త హత్యలో తన ప్రమేయం ఉన్నట్టు సోనమ్ అంగీకరించిందని సిట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో సోనమ్ సోదరుడు గోవింద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. తన సోదరే ఈ హత్య చేసినట్టు తాను నమ్ముతున్నానని, ఆమెను ఉరి తీయాలని గోవింద్ వ్యాఖ్యానించాడు రాజా రఘువంశీ కుటుంబ సభ్యులను కలుసుకున్న గోవింద్ వారిని ఓదార్చాడు. వారికి క్షమాపణలు తెలియజేశాడు. ఈ కేసుకు సంబంధించిన ఆధారాలను చూస్తుంటే రాజా రఘువంశీ హత్యలో తన సోదరి ప్రమేయం ఉన్నట్టు అర్థమవుతోందని, ఆమెతో తమ కుటుంబం సంబంధాలు తెంచుకుందని గోవింద్ అన్నాడు. ఈ కేసులో నిందితులుగా ఉన్న వాళ్లందరూ సోనమ్ స్నేహితుడు రాజ్ కుశ్వాహాకు తెలిసిన వాళ్లే అని గోవింద్ ధ్రువీకరించాడు. ఈ కేసులో దోషిగా తేలితే తమ సోదరిని ఉరి తీయాలని గోవింద్ అన్నాడు.కాగా, రాజా రఘువంశీ కేసులో నిందితులందరినీ పోలీసులు బుధవారం షిల్లాంగ్ తీసుకెళ్లారు. అక్కడ సిట్ బృందం వీరిని విచారించింది. వారి ఎదుట సోనమ్ తన నేరాన్ని అంగీకరించినట్టు సమాచారం. దీంతో మెజిస్ట్రేట్ ఎదుట సోనమ్ వాంగ్మూలాన్ని రికార్డు చేయాలని, దానిని వీడియో టేప్ చేయాలని పోలీసులు భావిస్తున్నారు. సోనమ్ వాంగ్మూలం ఆధారంగా ఈ కేసు దాదాపు కొలిక్కివచ్చేలాగ కనిపిస్తోంది. మేఘాలయ పోలీసులు కేసులో ప్రధాన నిందితురాలైన రాజా రఘువంశీ భార్య సోనమ్‌ను ఉత్తరప్రదేశ్ నుంచి, రఘువంశీపై దాడిచేసి హతమార్చిన కిరాయి హంతకులను మధ్యప్రదేశ్ నుంచి ట్రాన్సిట్ రిమాండ్‌పై షిల్లాంగ్‌కు తీసుకొచ్చి సదార్ పోలీస్ స్టేషన్‌లో విచారిస్తున్నారు. ఈ విచారణ సందర్భంగా తన భర్త రాజా రఘువంశీని తానే హత్య చేయించినట్లు విచారణ సందర్భంగా మేఘాలయా పోలీసులు ఎదుట సోనమ్ ఒప్పుకున్నట్లు తెలిసింది. దీంతో ఆమె వాంగ్మూలాన్ని మెజిస్ట్రేట్ ఎదుట రికార్డ్ చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. కాగా, మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ, సోనమ్ రఘువంశీ మే 11న వివాహం చేసుకున్నారు. మే 20న మేఘాలయకు హనీమూన్‌కు వెళ్లారు. ఈ క్రమంలో మే 23 నుంచి ఆ జంట ఆచూకీ లేకుండా పోయింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులకు జూన్ 2న ఉత్తర కాసీ కొండల్లోని లోతైన లోయలో రాజా రఘువంశీ మృతదేహం కనిపించింది. మిస్సింగ్ కేసును హత్య కేసుగా మార్చి దర్యాప్తు చేస్తున్న పోలీసులు నిందితుల నుంచి పలు వివరాలు రాబడుతున్నారు.

# ఇంజనీర్ నూనె శ్రీధర్ ఆస్తులు వందకోట్ల మాటే

## విల్లాలు, ఫ్లాట్లు, ఓపెన్ ప్లాట్లు,

## 16 ఎకరాల వ్యవసాయ భూమి

## ఎసిబి సోదాల్లో భారీగా బయటపడ్డ ఆస్తులు

**హైదరాబాద్,జూన్11(సమయజ్యోతి):**

నీటిపారుదల శాఖ ఈఈ నూనె శ్రీధర్ నివాసం, కార్యాలయం, అతని బంధువుల ఇళ్లలో ఏసీబీ అధికారులు జరిపిన సోదాల్లో భారీగా ఆస్తులు గుర్తించారు. కళ్లు చెదిరిపోయేలా ఆస్తులు ఉన్నట్లు తేలింది. శ్రీధర్ తన పదవిని అడ్డం పెట్టుకొని భారీగా అక్రమ ఆస్తులు కూడబెట్టినట్టు ఏసీబీ నిర్ధరించింది. దీంతో నూనె శ్రీధర్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసిన అధికారులు అతన్ని అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పర్చారు.వీటి విలువ కోట్లల్లో ఉంటుంది. తెల్లాపూర్‌లో విల్లా, షేక్‌పేటలో ఫ్లాట్, కరీంనగర్‌లో 3 ఓపెన్ ఫ్లాట్లు-, అమీర్‌పేటలో వాణిజ్య భవనం, హైదరాబాద్, కరీంనగర్, వరంగల్‌లో 3 ఇండిపెండెంట్ హౌస్‌లు, అతనికి సంబంధించి 16 ఎకరాల వ్యవసాయ భూమి గుర్తించారు. హైదరాబాద్, కరీంనగర్, వరంగల్‌లో 19 ఓపెన్ ప్లాట్‌లు ఉన్నట్టు తేలింది. బహిరంగ మార్కెట్‌లో ఈ ఆస్తుల విలువ రూ.వందల కోట్లు- ఉంటుందని ఏసీబీ అధికారులు అంచనా వేస్తున్నారు. రెండు కార్లు, బంగారు ఆభరణాలు, బ్యాంకులో భారీగా నగదు నిల్వలు తనిఖీల్లో బయటపడ్డాయి. మరికొన్ని ప్రాంతాల్లో సోదాలు నిర్వహించాల్సి ఉందని ఏసీబీ అధికారులు తెలిపారు. శ్రీధర్ ఎస్ఆర్ఎస్పీ డివిజన్-8లో ఈఈగా పని చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో 6, 7, 8 ప్యాకేజీల పనులను పర్యవేక్షించారు. ప్రస్తుతం ఇరిగేషన్ ఇంజినీర్ల సంఘం అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు.

# యూపిఐ లావాదేవీలపై సర్‌ఛార్జీ విధించం

## ఛార్జీలు విధిస్తున్నారంటూ మీడియాకథనాలు - తోసిపుచ్చిన కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ

**న్యూఢిల్లీ,జూన్11(సమయజ్యోతి):**

యూపీఐ లావాదేవీల పై ఎటువంటి ఛార్జీలు విధించబోమని కేంద్రం తెలిపింది. ఈ లావాదేవీలపైనా మర్చంట్ ఛార్జీల ను ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తున్నట్లు- ఆంగ్ల మీడియాలో కథనాలు వచ్చాయి. దీనిపై కేంద్రం స్పందించింది. అవన్నీ ఊహాగానాలే అంటూ కొట్టి పారేసింది. అధిక విలువైన డిజిటల్ లావాదేవీలను నిర్వహించేందుకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయంటూ పలు మీడియా కథనాలు పేర్కొన్నాయి. దీంతో వీటికి సహకరించాలనే లక్ష్యంతో ఎండీఆర్ ఛార్జీలను విధించాలని కేంద్రం భావిస్తోందంటూ వార్తలు వచ్చాయి. వ్యాపారుల వార్షిక ఆదాయం ఆధారంగా కాకుండా, లావాదేవీ విలువ ఆధారంగా ఎండీఆర్ విధించేందుకు చర్చలు జరుగుతున్నాయని, యూపీఐ ద్వారా రూ.3,000కు పైబడిన లావాదేవీలపై ఈ ఛార్జీలు విధించే యోచనలో కేంద్రం ఉందనేది ఆ వార్తల సారాంశం. బ్యాంకులు, ఫిన్టెక్ సంస్థలు, ఎన్‌పీసీఐ వంటి వాటాదారులతో సంప్రదింపుల అనంతరం ఒకటి లేదా రెండు నెలల్లో యూపీఐ లావాదేవీలపై రుసుము విధించే విషయంపై నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. అయితే అలాంటిదేమీ లేదంటూ కేంద్రం ఖండించింది. యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ వసూలు చేస్తారంటూ వచ్చిన వార్తలు పూర్తి ఊహాజనితమని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ ప్రచారం తప్పుదారి పట్టించేదిగా ఉందని తెలిపింది. నిరాధారమైన, సంచలనం సృష్టించే ఊహాగానాలు పౌరుల్లో అనవసరమైన అనిశ్చితి, భయాందోళనలకు కారణమవుతాయంటూ ఎక్స్‌లో పేర్కొంది. యూపీఐ ద్వారా డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపింది. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులను ప్రాసెస్ చేసేందుకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్‌టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది.

# సోనమ్ తదితులకు 8 రోజుల పోలీస్ కస్టడీ

## షిల్లాంగ్ కోర్టు ఆదేశాలు

**షిల్లాంగ్,జూన్11(సమయజ్యోతి):**

మేఘాలయ హనీమూన్ హత్య కేసు సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసులో నిందితురాలు, మృతుడు రాజా రఘువంశీ భార్య సోనమ్ తో సహా ఐదుగురు నిందితులను పోలీసులు షిల్లాంగ్ కోర్టులో హాజరుపరిచారు. వీరిని ట్రాన్సిట్ రిమాండ్‌పై ఇక్కడికి తీసుకువచ్చారు. కోర్టులో హాజరుపరిచిన అనంతరం ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం.. నిందితులకు 8 రోజుల పోలీస్ కస్టడీ విధించింది. కాగా.. రాజా రఘువంశీ కుటుంబం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేస్తోంది. మే 11న అతడికి సోనమ్‌తో వివాహం జరగ్గా.. 20న హనీమూన్ కోసం ఈ నవ దంపతులు మేఘాలయకు వెళ్లారు. ఆ తర్వాత కన్పించకుండా పోయారు. అదృశ్యమైన 11 రోజుల తర్వాత రఘువంశీ మృతదేహాన్ని సోహ్రాలోని ఓ జలపాతం సమీపంలో లోతైన లోయలో పోలీసులు గుర్తించారు. అతడి శరీరంపై కత్తి గాయాలు ఉండటంతో పోలీసులు హత్యగా అనుమానించారు. అనంతరం సోనమ్ కోసం గాలించగా.. ఉన్నట్టు-ండి ఆమె ఉత్తర్‌ప్రదేశ్‌లోని గాజీపూర్‌లో ప్రత్యక్షమైంది. ప్రియుడితో కలిసి ఆమె భర్తను హత్య చేసినట్లు- ప్రాథమిక విచారణలో తేలింది. ఆ తర్వాత ఆమెను పోలీసులు అరెస్టు చేశారు. మరో నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ హత్యలో తన ప్రమేయం ఉందని సోనమ్ పోలీసుల విచారణలో చెప్పినట్లు- సమాచారం. ఈ మేరకు సిట్ వర్గాలు వెల్లడించాయి. అనంతరం నిందితులను న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా.. 8 రోజుల రిమాండ్ విధించింది.

# కాళేశ్వరం నిర్మాణమే బ్లండర్

## దాంతో వరి దిగుబడులు పెరగడం అబద్ధం

## కాళేశ్వరం గొప్పలు చెప్పన కెసిఆర్ అందుకు బాధ్యులు

## చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్,జూన్11(సమయజ్యోతి):**

కాళేశ్వరం పేరుతో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం మంచి అయినా, చెడు అయిన బాధ్యుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. ఒకప్పుడు మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుపై గొప్పలు చెప్పుకుని.. ఇప్పుడు తప్పించుకుంటున్నారని విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణలో వరి దాన్యం దిగుబడి పెరగలేదని, ప్రపంచంలో అతి పెద్ద ఇంజనీరింగ్ బ్లండర్ కాళేశ్వరం అని, కాళేశ్వరంలో అవినీతి జరిగినా ప్రాజెక్ట్ కూడా మిగలలేదని ఎద్దేవా చేశారు. తాను బీఆర్ఎస్ పార్టీని వీడేందుకు కాళేశ్వరం కూడా ఓ కారణం అని కొండ విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో తెలంగాణలో వరి దాన్యం దిగుబడి పెరగలేదు. కాళేశ్వరం పేరుతో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ డిజైన్ అన్ని విధాలుగా తప్పు. మేడిగడ్డను బ్యారేజ్‌గా కాకుండా.. డ్యాంగా వాడుకోవడం వల్లనే దెబ్బతింది. అప్పుడు కాళేశ్వరంపై గొప్పలు చెప్పుకుని.. ఇప్పుడు కేసీఆర్ తప్పించుకుంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ స్వయం ప్రత్యక్షం అయిందా?. గవర్నర్ కేసీఆర్ గారిని కాళేశ్వర్ రావు అని పిలిచారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతి రైతు ప్రతి ఏడాది 91 వేలు రూపాయలు లబ్ధి పొందుతున్నారు. బీజేపీ ఎంపీలు వేస్ట్ అని ఆరోపిస్తున్నారు. తెలంగాణను ఆదుకుంటుంది కేంద్రం. నవోదయ స్కూల్స్, టూరిజం నిధులు, పీఎం శ్రీ, పీఎం కుసుమ్ పథకం కింద మిగతా రాష్ట్రాలతో పోల్చుకుంటే.. తెలంగాణకు ఎక్కువ నిధులు వచ్చాయని బీజేపీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు.

# ఆక్వా పరిశ్రమకు ప్రభుత్వం చేయూత

## ఫీడ్, విద్యుత్ టారిఫ్‌ల ధరలు తగ్గింపు...

## ఎపి పిపిసి అనే కంపెనీ ఏర్పాటు ద్వారా ప్రోత్సాహం

## లోకల్ మార్కెట్లో రొయ్యలకు గిరాకీ వచ్చేలా చర్యలు

## వివరాలు వెల్లడించిన డిప్యూటి స్పీకర్ రఘురామ

**భీమవరం,జూన్11(సమయజ్యోతి):**

ఏపీ ఆక్వాకల్చర్ అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త నిర్ణయం తీసుకుంది... ఎపి పిపిసి అనే కంపెనీ ఏర్పాటు- చేసి, ఆక్వా రైతులకు, ఆక్వా కంపెనీలకు కావాల్సిన అన్ని సేవలు అందించనుంది.. అలాగే, ఫీడ్ ధరలో 14 రూపాయలు ఎంఆర్‌పి మీద అందరికీ సమానంగా తగ్గించాలని నిర్ణయం తీసుకుంది. అలాగే విద్యుత్ టారిఫ్ తగ్గించడం ద్వారా ఆక్వా రైతులకు భారం తగ్గించాలని నిర్ణయించారు.. స్థానిక మార్కెట్‌ను పెంచడానికి, రొయ్యల వినియోగం పెంచడానికి ప్రభుత్వం పలు చర్యలు తీసుకోనుంది.. ఇందు కోసం ఒక వెబ్ సైట్ సిద్ధం చేసారు.. దీనిని ఆ రూపంలో త్వరలో అందుబాటులోకి తీసుకురానుంది... ఈ అంశాలపై ఏపీ డిప్యుటీ- స్పీకర్ రఘురామకృష్ణం రాజు మీడియా సమావేశంలో పూర్తి సమాచారం అందించారు. పాలసీ మార్పులపై, కొత్త కంపెనీ ఏర్పాటుపై రఘురామకృష్ణం రాజు మాట్లాడుతూ..లోకల్ మార్కెట్ పెంచడంపై దృష్టి సారించి ప్రచారం చేస్తామని అన్నారు. 3 నెలల క్రితం ఆక్వా పరిశ్రమకు సంక్షోభం వచ్చింది.. ఫిషరీస్ డిపార్ట్మెరట్, ఎపిఎస్ఎడిసి కలిసి పలు సమావేశాలు నిర్వహించాయి.. 4 రూపాయలు ఫీడ్ మీద తగ్గించడం, ఎమ్మార్పీలో 14 రూపాయల వరకూ తగ్గింపు ఇవ్వాలని నిర్ణయించాం.. ఎన్నికల వాగ్దానం ప్రకారం 1.50 విద్యుత్ టారిఫ్ ఉండేలా వర్తింపచేస్తాం.. కామినేని శ్రీనివాసరావు నియోజకవర్గం, నా నియోజకవర్గం లోనే 3 లక్షల ఎకరాలు ఆక్వా సాగు ఉంది.. 600 కోట్ల భారం ఏపీ ఆక్వా పరిశ్రమపై పడింది.. ఈ భారం రైతు ఒక్కడిపైనే మోపడం సరైనది కాదని.. ప్రభుత్వ సహకారం కూడా ఉంటుంది... స్థానిక వినియోగం ఎలా పెంచాలి అని ఆలోచించి ఏపీ ప్రాన్ ప్రొడ్యూసర్స్ కంపెనీ ద్వారా కార్పస్ ఫండ్ ఏర్పాటు- చేస్తాం.. మా రెండు జిల్లాల్లో మూడు లక్షల ఎకరాలు ఆక్వా ఉంది.. ఈపవర్ టారిఫ్ అమలు ద్వారా రైతుల కల సాకారం అవుతుంది.. ఏపీ ఫ్రాన్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీకి నలభై కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తున్నాం.. వంద గ్రాముల నుంచి కిలో వరకు ప్యాక్ చేసి స్థానిక మార్కెట్ ను పెంచుతాం అని రఘురామ తెలిపారు. మటన్ నిజానికి ఆరోగ్యానికి అంత మంచిది కాదు.. ఈ ష్రింప్ ఆరోగ్యానికి మేలు చేస్తుందనే ప్రచారం చేస్తాం.. లోకల్ మార్కెట్ కు ఐదు శాతం జీఎస్టీ ఉంది.. నిర్మలా సీతారామన్ తో చర్చించి ఆ ఐదు శాతం జీఎస్టీ రద్దు చేయాలని కోరతాం అన్నారు రఘురామకృష్ణం రాజు.. ఇప్పుడు ఎగుమతులకు ఎటువంటి ఇబ్బంది లేదు.. ఉన్న స్టాకు మొత్తం వెళ్లిపోయింది.. రొయ్యల పెంపకం దారులు ఎక్కువ.. తినేవారు తక్కువ ఉన్నారు. స్థానిక మార్కెట్ ను పెంచితే.. ఆక్వా రంగం అభివృద్ధి చెందుతుంది, రైతుకు ఆదాయం పెరుగుతుందని వెల్లడించారు.

# ముగ్గురు కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

## వివేక్‌కు కార్మిక, మైనింగ్ శాఖలు

## అడ్లూరికి సంక్షేమం...శ్రీహరికి క్రీడలు, యువజనం

**హైదరాబాద్,జూన్11(సమయజ్యోతి):**

తెలంగాణలో కొత్త మంత్రులకు శాఖల కేటాయించారు. ఇటీవల ప్రమాణం చేసిన ముగ్గురు మంత్రులకు శాఖలుకేటాయించారు. సిఎం రేవంత్ ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న తరవాత ఈ కేటాయింపు జరిగింది. గడ్డం వివేక్‌కు కార్మిక,మైనింగ్ శాఖలు.. అలాగే వాకాటి శ్రీహరికి పశుసంవర్ధక, క్రీడలు, యువజన శాఖలు, అడ్లూరు లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖను కేటాయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుందని సమాచారం. ఈ ఉత్తర్వులు జారీ చేసే ముందు సీఎం రేవంత్ రెడ్డితో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రుల శాఖ కేటాయింపుపై వీరిద్దరు చర్చించినట్లు- తెలుస్తోంది. ఒక్కో మంత్రికి రెండేసి శాఖలు చొప్పున కేటాయించాలనే ప్రతిపాదనను సీఎస్‌కు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసినట్లు- సమాచారం. జూన్ 8వ తేదీ ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి.. తన కేబినెట్‌ను పునర్వ్యవస్థీకరించారు. ఈ సందర్భంగా కేబినెట్‌లోకి కొత్తగా ముగ్గురు ఎమ్మెల్యేలు గడ్డం వివేక్ (చెన్నూరు), వాకాటి శ్రీహరి (మక్తల్), అడ్లూరి లక్ష్మణ్ (ధర్మపురి) మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే వారికి శాఖలు కేటాయించలేదు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రులకు శాఖ కేటాయింపుపై పార్టీ అధిష్టానంతో చర్చించారు. అలాగే రేవంత్ రెడ్డి కేబినెట్‌లోని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సైతం మంగళవారం న్యూఢిల్లీ వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి పదవుల కేటాయింపుపై పార్టీ అగ్రనేతలతో ఉత్తమ్ సైతం చర్చించినట్లు తెలుస్తుంది. అనంతరం కొత్త మంత్రుల శాఖల కేటాయింపు అంశం ఒక కొలిక్కి వచ్చినట్లు సమాచారం.

# ట్యాపింగ్ కేసులో ముగిసిన ప్రభాకర్ రావు విచారణ

## దాదాపు 9 గంటల పాటు అధికారుల ప్రశ్నలు

## తెలియదు...జ్ఞాపకం లేదంటూ సమాధానం

## 14న మరోమారు విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్,జూన్11(సమయజ్యోతి):**

తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణ ముగిసింది. ప్రభాకర్ రావును 9 గంటల పాటు సిట్ అధికారులు విచారించారు. జూన్ 14న మరోసారి విచారణకు రావాలని సిట్ అధికారులు ఆదేశించారు. నేడు సుదీర్ఘంగా ప్రభాకర్ రావుని సిట్ ప్రశ్నించింది. చాలా ప్రశ్నలకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సమాధానాలను దాటవేశారు. కొన్ని ప్రశ్నలకు అధికారికం, వ్యక్తిగతం అంటూ సమాధానాలు ఇచ్చారు. ఇంకొన్ని వాటికి అయితే తెలీదు, గుర్తులేదు అంటూ ప్రభాకర్ రావు సమాధానం ఇచ్చారు. కొంత సమాచారాన్ని ధ్రువీకరించలేను అంటూ సిట్ అధికారులతో చెప్పారు. తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో జూన్ 14న ప్రభాకర్ రావు, ప్రణీత్ రావులను కలిపి సిట్ విచారించనునట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ప్రభాకర్ రావు నుంచి సిట్ స్వాధీనం చేసుకోలేదు. అయితే కొన్నింటికి రాత పూర్వకంగా సమాధానాలు తీసుకుంది. జూన్ 9న ప్రభాకర్ రావు సిట్ ముందు హాజరైన విషయం తెలిసిందే. సిట్ అధికారులు ఆయనను దాదాపు 8 గంటల పాటు- విచారించారు. ఈ కేసులో ఇప్పటివరకు సేకరించిన ఆధారాలను ముందు ఉంచి ప్రశ్నించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలు, అంతకు ముందు జరిగిన ఉప ఎన్నికల సమయంలో ఆయన వాడిన అధికారిక, అనధికారిక సెల్‌ఫోన్లను తమకు అప్పగించాలని సిట్ అధికారులు మొదటిరోజు ఆదేశించారు. సెల్‌ఫోన్లతో పాటు- ల్యాప్‌టాప్, మ్యాక్ నోట్‌బుక్‌లను సైతం తీసుకురావాలని సూచించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో ఏ1గా ఉన్నారు. కేసు నమోదైన సమయంలోనే ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయారు. ఆయన తిరిగి రాకపోవడంతో పోలీసులు పాస్‌పోర్టు రద్దు చేయించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విచారణకు సహకరించేందుకు ఎమర్జెన్సీ ట్రావెల్ డాక్యుమెంట్‌తో జూన్ 8న రాత్రి హైదరాబాద్ చేరుకున్నారు. ఇప్పటికే ప్రణీత్ రావు, రాధాకిషన్ రావు, భుజంగ రావు, తిరుపతన్నను సిట్ అధికారులు అరెస్టు చేశారు. వారు ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రభాకర్ రావును ప్రశ్నించినట్లు- తెలుస్తోంది.

# చట్టాలను ధిక్కరిస్తే చర్యలు తప్పవు

## పోలీస్ శాఖ ఘాటు హెచ్చరిక

**హైదరాబాద్,జూన్11(సమయజ్యోతి):**

సింగర్ మంగ్లీ పుట్టినరోజు వేడుకల్లో విదేశీ మద్యం, గంజాయి లభ్యమైన విషయం తెలిసిందే. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఈర్లపల్లి శివారులోని ఓ రిసార్టులో జరుగుతున్న మంగ్లీ బర్త్‌డే పార్టీపై రాత్రి 2 గంటల సమయంలో చేవెళ్ల పోలీసులు దాడి చేశారు. ఈ క్రమంలో సింగర్ మంగ్లీ, పార్టీ నిర్వాహకుడు, రిసార్ట్ నిర్వాహకుడు, గంజాయి పాజిటివ్‌గా తేలిన ఓ వ్యక్తిపై కేసులు నమోదు చేశారు. తాజాగా దీనిపై తెలంగాణ పోలీస్ తమ 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ పెట్టింది. చట్టాలను ధిక్కరించి ఎలా పడితే అలా వ్యవహరిస్తామంటే చూస్తూ ఊరుకోమని స్పష్టం చేసింది. అలా చేస్తే లాఠీలు ఝుళిపించి గాడిన పెడతామని పేర్కొంది. ఎంతటి ప్రముఖులైనా డ్రగ్స్ లాంటి మత్తుపదార్థాలు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపింది. రిసార్ట్‌లో చేవెళ్ల పోలీసులు దాడి చేసిన దృశ్యాలను షేర్ చేసింది.

# మంగ్లీ తదితరులపై పోలీస్ కేసు

## ఒకరు గంజాయి సేవించినట్లు గుర్తింపు

## పార్టీకి పిలిస్తే వెళ్లానని చెప్పిన నటి దివి

**హైదరాబాద్,జూన్11(సమయజ్యోతి):**

రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం, ఈర్లపల్లి గ్రామ శివారులో ఉన్న త్రిపుర రిసార్ట్‌లో గాయని మంగ్లీ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఎస్ఓటి పోలీసులు, చేవెళ్ల పోలీసులతో కలిసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమతి లేకుండా పార్టీ ఏర్పాటు చేయడంతో పాటు పలవురు మద్యం సేవించినట్లు- గుర్తించారు. మంగ్లీ పుట్టినరోజు వేడుకల్లో ఆమె కుటుంబ సభ్యులు, సన్నిహితులు 22 మంది పాల్గొన్నట్లు- పోలీసులు చెబుతున్నారు. వీరిలో 10 మంది అనుమానితులకు పరీక్షలు నిర్వహించగా ఒకరు గంజాయి సేవించినట్లు- తేలిందని తెలిపారు. ఈ సందర్భంగా మంగ్లీతోపాటు ఆమె మేనేజర్ దున్నె మేఘరాజ్, అతని స్నేహితుడు దామోదర్‌రెడ్డి (గంజాయి సేవించిన వ్యక్తి), రిసార్ట్ అసిస్టెంట్ మేనేజర్ శివరామకృష్ణపై కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేశామని తెలిపారు. ఈ పార్టీలో 6 ఖాళీ మద్యం సీసాలతో పాటు- 4 ఫుల్ బాటిళ్ల మద్యం లభ్యమయ్యాయని తెలిపారు. ఈ పార్టీకి ఎక్సైజ్ శాఖ నుంచి ఎలాంటి అనుమతి లేదని, విదేశీ మద్యం బాటిళ్లు తీసుకొచ్చారన్న ప్రచారంలో నిజం లేదని పోలీసులు స్పష్టం చేశారు. గంజాయి సేవించిన వ్యక్తి దామోదర్ కూడా ఈ పార్టీలో తీసుకోలేదని, అంతకుముందు గంజాయి తీసుకున్నట్లు చెబుతున్నారు. ఈ పార్టీలో సౌండ్ అండ్ పొల్యూషన్, ఎక్సైజ్ పర్మిషన్, ఈవెంట్ పర్మిషన్ లేవని పోలీసులు తెలిపారు.పక్కా సమాచారంతో పార్టీపై దాడి చేసిన పోలీసులు పార్టీకి హాజరైన వారిలో పలువురిని అదుపులోకి తీసుకున్నారు. అయితే ఈ పార్టీకి బిగ్‌బాస్ ఫేమ్, నటి దివి వైద్య కూడా హాజరయ్యారు. దీంతో ఆమె పేరు కూడా ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. అయితే తాజాగా ఈ విషయంపై దివి స్పందించారు. ఫ్రెండ్ బర్త్‌డే పార్టీకి పిలిస్తే వెళ్లాను కానీ, ఆక్కడ జరిగిన దానికి తనకు ఎలాంటి సంబంధం లేదని ఆమె పేర్కొంది. తాను నిజంగా తప్పు చేసుంటే ఆ మేరకు సాక్ష్యాలు ఉంటే.. తన ఫోటో వేయండని స్పష్టం చేసింది. కానీ, ఎలాంటి సాక్ష్యం లేకుండా తన ఫోటో వాడి నెగెటివ్ ప్రచారం చేస్తుంటే.. తన కెరీర్‌కు ఇబ్బంది కలుగుతుందని అంది.ఎంతో కష్టపడి ఇంతదూరం వచ్చాను. ఆ అమ్మాయి నా ఫ్రెండ్ బర్త్‌డే కాబట్టి వెళ్లాను. అక్కడ జరిగిన పరిస్థితులకు నేను కారణం అన్నట్లు-గా నా ఫోటో వేస్తున్నారు. మీ ఫ్రెండ్ పుట్టినరోజులో ఏదైనా పొరపాటు- జరిగితే మీరు బాధ్యత తీసుకుంటారా? కాదు కదా.. దయచేసి నా ఫోటోలు వాడకండి. నాకు ఇబ్బంది అవుతుంది అంటూ దివి ఆడియో విడుదల చేసింది. మంగ్లీ బర్త్‌డే పార్టీకి వెళ్లానే తప్ప అక్కడ జరిగిన పరిణామాలకు, తనకు ఎటు-వంటి సంబంధం లేదని దివి స్పష్టం చేసింది.

# కాంగ్రెస్ లేకుంటే తెలంగాణ లేదు

## తెలంగాణ లేకుంటే కెసిఆర్ కుటుంబమే లేదు

## ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఘాటు విమర్శలు

**హైదరాబాద్,జూన్11(సమయజ్యోతి):**

అసలు కాంగ్రెస్ పార్టీ లేకపోతే కెసిఆర్ ఫ్యామిలీకి పుట్టుగతులు కూడా లేవని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఆరోపించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాను అవమానించడమే గాకుండా రాష్ట్రాన్ని సొంత జాగీరులాగా వాడుకున్నారని మండిపడ్డారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆంకాంక్షను నెరవేరుస్తూ ఎన్నో ఆటుపోట్లను తట్టుకొని సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. అసలు బిఆర్ఎస్ పార్టీకి భవిష్యత్‌ను ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే నాడు కాంగ్రెస్‌లో బిఆర్ఎస్‌ను విలీనం చేస్తామని చెప్పి దొంగ ప్రకటనలు చేశారని ఆయన ఆరోపించారు. లిక్కర్ స్కాంలో కవిత, ఫార్ములా ఈ రేసు కేసులో కెటిఆర్, కాళేశ్వరం ఉచ్చులో చిక్కుకొని కెసిఆర్ కొట్టు- మిట్టాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కల్వకుంట్ల కుటు-ంబం పూర్తిగా అవినీతిమయం అయ్యిందని ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ గురించి ఇష్టమొచ్చినట్లు-గా మాట్లాడితే ప్రజలు అంత ఆలోచన లేకుండా లేరని సరైన సమయంలో బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెబుతారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ హెచ్చరించారు.

# యాపల్ గూడ లో పొలంబాట పనులను పరిశీలించిన -ఎమ్మెల్యే పాయల్ శంకర్

## -ఎడ్ల బండి ఎక్కి,అరక దున్నిన ఎమ్మెల్యే

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ మండలంలోని యాపల్ గూడ గ్రామంలో బుధవారం పొలంబాట పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాల్ శంకర్. ఆయన మాట్లాడుతూ రోడ్లు సరిగ్గా లేని కారణంగా,వర్షాకాలం బుర్దల్లో తమ తమ చేన్ల లోకి పోవాలంటే కష్టంగా ఉందన్నారు.నెత్తిపై ఎరువులు పెట్టుకొని పోతే గాని చేన్లోకి వెళ్లి వ్యవసాయం చేసే పరిస్థితి లేదని అదిలాబాద్ ఎమ్మెల్యే అన్నారు.పొలం బాట కార్యక్రమంలో భాగంలో ముందుగా ఎడ్ల బండి ఎక్కిన అనంతరం అరకదున్నారు.గత శాసనసభ సమావేశాల్లో రైతులు పడుతున్నటువంటి కష్టాన్ని,ఇబ్బందులను ప్రభుత్వం ఆలోచించాలని సీఎం రేవంత్ రెడ్డి ని విన్నవించడం జరిగిందన్నారు.రైతులు పండించిన పంటను నేరుగా తన చేను నుంచి మార్కెట్ కు తరలించే పరిస్థితి రావాలన్నారు.రైతుల చేను వరకు రోడ్డు సౌకర్యం ఉంటేనే కానీ సాధ్యం కాదన్నారు.మార్కెట్లోని నాలుగు బస్తాలు వేసుకొని ఆ బస్తాలు నేరుగా రైతు పొలం దగ్గరికి వెళ్ళేటట్టు రోడ్డు సౌకర్యం ఉండాలన్నారు.వర్షాకాలంలో ఒక్కొక్కసారి బురదలో ఎడ్ల బండి దిగబడితే ఆ బాధ చెప్పలేనిదన్నారు.ఆ రకమైన బాధ నుంచి విముక్తి కలగాలని పొలం బాట కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు.అందుకు ఆదిలాబాద్ రైతుల తరపున,రాష్ట్ర రైతుల తరఫున దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారిని,తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ని,మంత్రి సీతక్క ని,జిల్లా కలెక్టర్ ని ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.ఆదిలాబాద్ నియోజకవర్గానికి ఉపయోగపడే విధంగా ప్రస్తావించినా,రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేసినందుకు శాసన సభ్యునిగా సంతోషపడుతున్నానని చెప్పారు.కూలీలు చేల్లో పనికిరావాలన్నా,నాలుగైదు కిలోమీటర్లు నడుచుకుంటూ పోవాల్సిన పరిస్థితి ఉందన్నారు.ఆటోలు చేనులకు వస్తేనే గాని కూలీలు పనికి వచ్చే పరిస్థితి లేదన్నారు.నిధులు లేక ప్రభుత్వం ఇబ్బందులలో ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం సహకారం ఇవ్వండి,రాష్ట్ర ప్రభుత్వం కూడా సహాయం చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి కి ప్రస్తావించానన్నారు.మనందరికీ అన్నం పెట్టే రైతన్న బాధను మనమందరం సానుకూల దృక్పథంతో అర్థం చేసుకోవాలన్నారు.గ్రామాలకు రోడ్లు ఎంత అవసరమో,అంతే పంట పొలాలకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,మండల నాయకులు,సంతోష్,లింగు పటేల్,బొచ్చన్న,ఉమేష్,నరేష్,అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# సూపర్ సిక్స్ హామీల్లో మరో పథకం

## నేటినుంచి తల్లికి వందనం అమలుకు శ్రీకారం

## 67 లక్షల మందికి తల్లికి వందనం కింద నగదు జమ

## సిఎం చంద్రబాబు ఆదేశం

**అమరావతి,జూన్11(సమయజ్యోతి):**



తల్లులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మరో ముఖ్యమైన పథకం అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తల్లికి వందనం పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా గురువారం తల్లులకు కానుకగా తల్లికి వందనం నిధులు ఇవ్వాలని నిర్ణయించింది. జూన్ 12న తల్లికి వందనం నిధులు విడుదల కానున్నాయి. రాష్ట్రంలో మొత్తం 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం కింద వారివారి ఖాతాల్లో ప్రభుత్వం నగదు జమ చేయనుంది. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తామన్న మేనిఫెస్టో హామీ మేరకు పథకం అమలుకు నిర్ణయం తీసుకుంది. తల్లికి వందనం కింద ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున ప్రభుత్వం చెల్లించనుంది. ఈ మేరకు 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకం వర్తించనుంది. తల్లికి వందనం పథకం కింద తల్లుల ఖాతాల్లో రూ.8,745 కోట్లను కూటమి ప్రభుత్వం జమ చేయనుంది. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం నిధులు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం బుధవారం అర్ధరాత్రి నుంచే నిధులు విడుదల కానున్నాయి. 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేరే విద్యార్థులకూ తల్లికి వందనం పథకం అమలు కానుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా తల్లులకు కానుకగా తల్లికి వందనం ఇవ్వనుంది ప్రభుత్వం.. ఈ మేరకు సీఎం చంద్రబాబు.. తల్లికి వందనంపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం నిధులు వారి ఖాతాల్లో జమ చేయనుంది. అడ్మిషన్లు పూర్తయ్యి డేటా అందుబాటులోకి రాగానే ఆ విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేయనున్నారు.. విధి విధానాలను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది ప్రభుత్వం.. కాగా, సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పించన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు అమలు చేసిన ప్రభుత్వం.. ఇప్పుడు తల్లికి వందనం అమలుపై నిర్ణయం తీసుకుంది..

# ప్రాధాన్యం తగ్గుతున్న గ్రంథాలయాలు

## అందుబాటులో కానరాని పుస్తకాలు

## - ఇంటర్నెట్ సౌకర్యం పెంచాల్సిందే

**విజయవాడ,జూన్11(సమయజ్యోతి):**

రానురాను గ్రంథాలయాల ప్రాధాన్యం తగ్గుతోంది. ఇంటర్‌నెట్ అందుబాటులోకి వచ్చాక గ్రామాల్లో వీటిపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో కూడా అంతా సెల్‌ఫోన్‌పైనే ఆధారపడుతున్నారు. గూగుల్ ఓపెన్ చేసి చూస్తున్నారు. దీంతో గ్రంథాలయాలను పట్టించుకునే వారు కరువయ్యారు. పుస్తకాల పఠనంపై ఆసక్తి తగ్గడంతో ఊరూరా గ్రంథాలయాలు నెలకొల్పాలన్న లక్ష్యం నీరుగారిపోతోంది. పోటీ పరీక్షలకు ఎల్లవేళలా పుస్తకాలు అందుబాటులో ఉంచాలి. అయితే గ్రంథాలయాలను పటిష్టం చేసుకుంటూ, ఇంటర్‌నెట్‌ను కూడా అందుబాటులోకి చేసుకునే విధంగా చూడాలని నిపుణులు సూచిస్తున్నారు. గ్రంథాల పఠనంతోనే మేధస్సు పెరుగుతందని అంటున్నారు. విదేశాల్లో గ్రంథాలయాలకు ప్రాధాన్యం ఇస్తారు. అన్నిరకాలుగా వాటిని తీర్చి దిద్దుతారు. పిల్లలకు కనీసం చదవడం, రాయడం వంటి విషయాలపై అవగాహన కల్పించాలని ఎస్.సి.ఇ.ఆర్.టి ఒక కార్యక్రమాన్ని చేపట్టింది. ఇటువంటి కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించాలి. అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూడా చిన్న,చిన్న పుస్తక మహోత్సవాలను నిర్వహించి స్థానిక రచయితలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా సాహిత్యాన్ని పరిపుష్టం చేయవచ్చు.అంతెందుకు స్కూళ్ల లో కూడా గ్రంథాలయాలు అతంతగానే ఉంటున్నారు. పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర గ్రంథాలు అందుబాటులో ఉండడం లేదు. రెఫరెన్స్ పుస్తకాలు కూడా దొరకడం లేదు. డబ్బుండి కొనుక్కునే వారికి తప్ప పుస్తకాలు లేక లైబ్రరీలు నిరసించి పోతున్నాయి. అంతకుమించి నేటి విద్యార్థుల్లో పఠనాసక్తి తగ్గుతోంది. కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం అవుతున్నారు. ప్రభుత్వ కళాశాలలు తగ్గడం, సామాజిక శాస్త్రాలు చదివిన వారికి తగిన ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల ఆయా శాస్త్రాల అధ్యయనంపై నేటి యువత మొగ్గుచూపటం లేదు.తద్వారా సమాజంతో బంధానికి దూరమవుతున్నారు. పాఠశాలల్లో ఒకప్పుడు లైబ్రేరియన్లు వుండేవారు. ఇప్పుడు ఆ పోస్టులు భర్తీ కావడం లేదు. ఫలితంగా విద్యాలయాల్లో విద్యార్థులకు పాఠశాలల్లో లభిస్తున్న పుస్తకాలపై అవగాహన కలగడం లేదు. ఇటువంటి పరిస్థితులలో సాహితీవేత్తలు, భాషాభిమానులు, స్వచ్ఛంద సంస్థలు గ్రంథాలయ ఉద్యమాలు వంటివి మరోసారి ప్రారంభించాల్సిన అవసరం వుంది.ఈ రోజుల్లో పుస్తక ప్రచురణ కష్టసాధ్యంగా మారింది. పాలకుల నుండి కూడా పెద్దగా ప్రోత్సాహం లభించడం లేదు. కేవలం పోటీ పరీక్షల కోసం ముద్రించే పుస్తకాలకు మాత్రమే డిమాండ్ ఉంటోంది. యువతలో ఎక్కువ మంది సినీ సాహిత్యానికే ప్రాధాన్యత ఇస్తున్నారు. 'యునెస్కో' అంచనా ప్రకారం ప్రతి ఐదు వేల మందికి ఒక గ్రంథాలయం ఉండాలి. మన దేశంలో కేవలం 75వేల గ్రంథాలయాలు ఉన్నాయనేది ఒక అనధికార అంచనా. గ్రంథాలయాల్లో పోస్టుల భర్తీ కూడా సక్రమంగా జరగడం లేదు. చాలా గ్రంథాలయాలను ఆధునీకరించడం లేదు. లైబ్రరీలలో పాత పుస్తకాలే దర్శనమి స్తున్నాయి. గ్రంథాలయ వారోత్సవాలని కూడా మొక్కుబడిగానే నిర్వహిస్తున్నారు. ఆ రోజుల్లోనే అయ్యంకి రమణయ్య గ్రంథాలయాల అభివృద్ధికి పది ఎకరాల స్థలాన్ని దానం చేసి 'గ్రంథాలయ ఉద్యమ పిత'గా పేరు పొందారు. గ్రంథాలయోద్యమం ఎపిలో బాగానే జరిగింది. అనేక ఉద్యమాలకు ఇక్కడ పునాది పడింది.

# కూటమి సర్కార్ ఏడాది పాలన

## ఏడాది పాలనపై నేడు బాబు సందేశం

**అమరావతి,జూన్11(సమయజ్యోతి):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి సర్కార్ ఏర్పాటై నేటికి ఏడాది పూర్తి అవుతుంది. స్వపరిపాలన - స్వర్ణాంధ్ర ప్రదేశ్ పేరుతో అమరావతిలో రాష్ట్ర స్థాయి సభ ఏర్పాటుకు సన్నాహాలు కొనసాగుతున్నాయి. అమరావతిలో నేటి సాయంత్రం 5 గంటలకు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఏడాది పాలనలో ప్రభుత్వం సాధించిన ప్రగతిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ ప్రసంగాలు చేయనున్నారు. మరోవైపు, సభ జరిగే ప్రాంతంలో రాత్రి భారీ వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో సభా ప్రాంగణం పూర్తిగా తడిసి పోయింది. దీంతో వేదిక మార్చాలా.. సచివాలయం వెనక ప్రాంతంలోనే సభా ఏర్పాట్లు- చేయ్యాలా అనే ఆలోచనలో అధికారులు ఉన్నారు.ఏపీ సచివాలయం వెనక సభ ఏర్పాట్లు- చేస్తున్నారు అధికారులు.. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు హాజరుకానున్నారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు తప్పకుండా హాజరు కావాలని రాష్ట్ర సర్కార్ ఆదేశాలు జారీ చేసింది.

# మళ్లీ పెరిగిన పుత్తడి ధరలు

**న్యూఢిల్లీ,జూన్11(సమయజ్యోతి):**

వరుసగా మూడు రోజుల పాటు తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు బుధవారం తిరిగి భారీగా పెరిగాయి. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న ఆందోళలతో పాటు- ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రపంచ వాణిజ్య పరిస్థితులు బంగారం, వెండి వంటి లోహాల ధరలపై భారీగా ప్రభావితం చేస్తోంది. ఈ నేపథ్యంలో నేడు హైదరాబాద్ లో బంగారం ధరల విషయానికి వస్తే.. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములు రూ. 820 పెరిగి 10 గ్రాములకు ధర రూ. 98,400 వద్ద ట్రేడ్ అవుతుంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.750 పెరిగి 10 గ్రాములకు ధర రూ. 90,200గా, 18 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) రూ.610 పెరిగి రూ. 73,190 వద్ద ట్రేడ్ అవుతుంది. ఇది ఇలా ఉండగా బంగారం ధరలు భారీగా పెరిగిన వెండి ధరలలో మాత్రం ఎటువంటి మార్పు లేకపోవడం సంతోషకరమైన విషయం. హైదరాబాద్ లో కేజీ వెండి ధర నిన్నటి ధరలో ఎటు-వంటి తేడా లేకుండా రూ. 1,19,000 వద్ద ట్రేడ్ అవుతోంది.

# ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతుల ఆత్మహత్యలు

### గిట్టుబాటు ధరలు లేక రైతన్నల ఆందోళన

### మా హయాంలో రైతులకు స్వర్ణయుగం

### రైతన్నలకు రైతుభరోసా ఇచ్చి ఆదుకున్నాం

### పొదిలిలో పొగాకు రైతలను పరామర్శించిన జగన్

### కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై ఆగ్రహం

**ఒంగోలు,జూన్11(సమయజ్యోతి):**

రాష్ట్రంలో ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేక రైతులను ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. ఈ జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు.. కొండపి, పర్చూరులో గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు.. రైతాంగ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాం.. ఏ రైతు చూసినా తక్కువ ధరలకు తమ పంటలను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వైఎస్ జగన్ మండిపడ్డారు. ప్రకాశం జిల్లాలోని పొదిలిలోని పొగాకు బోర్డు దగ్గరకు వెళ్లిన మాజీ సీఎం వైఎస్ జగన్.. పొగాకు రైతులను పరామర్శించి వారితో ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. రైతులను అడిగి పొగాకు కొనుగోలు రేట్ల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్ మాట్లాడుతూ.. ఇక, వరి, మిర్చి, పొగా పంట చూసినా గిట్టుబాటు ధర లేదు అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గత ఏడాది వైసీపీ పాలనలో రైతులకు గిట్టుబాటు- ధరలు ఇచ్చాం.. పంట వేసే సమయంలోనే రైతన్నలకు రైతు భరోసా అందించాం అని సూచించారు. గత ఏడాది రైతు భరోసా కింద ఇస్తున్న సొమ్ము ఆగిపోయింది.. మోడీ ఇచ్చే ఆరు వేలు కాక.. మరో 20 వేలు ఇస్తామని చెప్పారు.. జూన్ వచ్చినా ఇంత వరకు రైతులకు పెట్టు-బడి సాయం అందలేదని ఆరోపించారు. ఇక, మేము అధికారంలో ఉన్నప్పుడు ఇన్ పుట్ సబ్సిడీ అందించే వాళ్ళం..ఆర్బీకేలతో ఉచిత పంటల బీమా అందించాం.. ఎరువులు, విత్తనాలు, పురుగుల మందుల నాణ్యతకు ప్రభుత్వమే గ్యారంటీ ఇచ్చింది.. కానీ, ఈ ప్రభుత్వం మాత్రం రైతులను పూర్తిగా గాలికి వదిలేసిందని జగన్ ఆరోపణలు చేశారు. అయితే, వైసీపీ ప్రభుత్వ హయాంలో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేశామని వైఎస్ జగన్ తెలిపారు. ప్రతీ రైతుకు ఎకరాకు అదనంగా 10 వేలు ఇచ్చే వాళ్ళం.. మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు- చేసి రైతులను ఆదుకున్నాం.. కేంద్రం ప్రకటించిన పంట్కే కాకుండా పలు పంటలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయించాం.. ఏ పంటకైన గిట్టుబాటు ధర రాని పరిస్థితి ఉంటే ప్రభుత్వం పట్టించుకుని కొనుగోలు చేసే పరిస్థితి ఉండేది.. పొగాకు పంటకు గత ఏడాది కేజీ 360 రూపాయలకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నాం.. కానీ, ప్రస్తుత ప్రభుత్వం పొగా రైతులను పట్టించుకుందని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెల్లడించారు. మా హయాంలో రైతు రాజ్యం నడిచింది. కానీ, కూటమి ప్రభుత్వంలో రైతు నష్టపోతున్నాడు. మా హయాంలో ఖరీఫ్ సీజన్‌లోనే పెట్టుబడి సాయం అందించాం. చంద్రబాబు వచ్చాక రైతు భరోసా సాయం లేదు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలు కాకుండా మరో రూ.20 వేలు ఇస్తామని చంద్రబాబు అన్నారు. గతేడాది రైతు భరోసా రూ.20 ఎగ్గొట్టారు. మా ప్రభుత్వంలో రైతుకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ప్రతీ రైతుకు అదనంగా రూ.10 వేలు ఇచ్చేవాళ్లం. పారదర్శకంగా ఉచిత బీమా అందించాం. మా హయాంలో రైతుకు వెన్నెముకగా ఆర్బీకేలు నిలిచాయి. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు- చేశాం. మార్కెట్‌లో పోటీ- పెరిగి రైతుకు గిట్టు-బాటు- ధర వచ్చేది. కేంద్రం ప్రకటించిన పంటలకే కాకుండా.. రాష్ట్రం నుంచి అనేక



పంటలకు కనీస మద్దతు ధర ఇచ్చాం. ఏ పంట-కై-నా గిట్టు-బాటు- ధర లేకుంటే ఆర్బీకే ద్వారా ఇచ్చేవాళ్లం. ఐదెకరాల మిర్చి రైతులకు రూ.4లక్షల పరిహారం ఇచ్చిన ఘనత మాది. మా హయాంలో రైతులకు సువర్ణ యుగం. ఏ రకంగానూ రైతును నష్టపోనివ్వలేదని జగన్ అన్నారు. కూటమి వచ్చాక ఉచిత బీమా ఎత్తేశారు. దళారీలు లేకుండా ఇప్పుడు పంట కొనే పరిస్థితి లేదు. ఈ క్రాప్ వ్యవస్థను నీరుగార్చారు. కూటమి వచ్చాక ఇన్‌పుట్ సబ్సీడీని గాలికొదిలేశారు. కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలతో నష్టపోతున్నారు. 2023-24లో కేజీ పొగాకు రూ.366కి అమ్ముడుపోయేది. ఇప్పుడు రూ.240 కూడా అమ్ముడుపోవడం లేదు. క్వింటా పొగాకు రూ.24 వేలు తగ్గకుండా రైతు అమ్ముకున్నాడు. 220 మిలియన్ టన్నులు ప్రొక్యూర్ చేయాల్సి ఉంటే.. కేవలం 40 మిలియన్ టన్నులే ప్రొక్యూర్ చేశారు. హైగ్రేడ్ పొగాకుకు కూడా ఈరోజు గిట్టు-బాటు- ధర దక్కడం లేదు. పొగాకు బ్లాక్ బర్లీ రైతు ఎకరాకు రూ.80వేలు నష్టపోతున్నాడు. చంద్రబాబు సీఎం కావడం రైతులకు శాపం. మా హయాంలో మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించాం. మార్క్‌ఫెడ్ రావడంతో మార్కెట్‌లో పోటీ- పెరిగింది. మీరెందుకు ఆ పని చేయలేదు?. అసలు ప్రభుత్వం ఎందుకు మార్క్‌ఫెడ్ వేలంలో పాల్గొనలేదు. బాబు, దళారుల మధ్య సంబంధాలతో రైతులు నష్టపోతున్నారు. వ్యవసాయం దండగ అనే రీతిలో చంద్రబాబు పాలన కొనసాగుతోంది. పొగాకు వేసుకోమని చెప్పి రైతులను నట్టేట ముంచుతున్నారు. రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం జగన్ హెచ్చరికలు జారీ చేశారు. జగన్ వెంట చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,వైవి సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

# రైతులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

### నేల సారం కోసం పంటల మార్పిడి అలవర్చుకోవాలి

### వ్యవసాయంతో పాటు పశుపోషకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలి

### జూపూడి ఏరువాకలో కలెక్టర్ లక్ష్మీశ సూచనలు

**విజయవాడ,జూన్11(సమయజ్యోతి):**

వ్యవసాయ ప్రధానమైన ఎన్ టి ఆర్ జిల్లాలో ఏరువాక పౌర్ణమి పండుగను బుధవారం జిల్లా కలెక్టరు డాక్టర్ జి. లక్ష్మీశా ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామంలో అన్నదాతల మధ్య ఎంతో ఉత్సాహంగా, ఘనంగా, సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ సౌభాగ్యానికి, ఆరోగ్య భాగ్యానికి పునాదిరాళ్ళు ఆరుగాలం శ్రమించే రైతన్నలు. అలాంటి రైతు కష్టమే మన కడుపులు నింపుతోంది. రైతులు ఎప్పటి కప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకుంటూ, పశువుల ఎరువు లేదా పచ్చిరొట్ట ఎరువుల వాడకం ద్వారా నేల తల్లియొక్క ఉత్పత్తి సామర్థ్యాన్ని పదిల పరచుకుంటూ, భూసార పరీక్షానుసారం అవసరం మేరకు మాత్రమే ఎరువులు వాడుకుంటూ మరియు పురుగు మందులు వాడకంలో విచక్షణ పాటిస్తూ, పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ , ఆరోగ్యకరమైన ఉత్పత్తులను పొందటంతో పాటు- వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని సూచించారు. అదే విధంగా వైవిధ్యమైన పంటలతో పాటు-, కూరగాయలు మరియు పండ్లకు ప్రాముఖ్యత ఇచ్చిన-ల్గ÷టెతే వ్యవసాయం మరింత లాభసాటిగా ఉంటుంది అని తెలియజేశారు. వ్యవసాయంతో పాటు పశు పోషణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. ప్రధాన పంట వేసుకొనే ముందు నేలలో నవ ధాన్యాలు లేదా వైవిధ్యమైన అంతకన్నా ఎక్కువ రకాలు చల్లుకొంటే నేల ఆరోగ్యంతో పాటు- రైతుకు కొంత లాభసాటిగా ఉంటు-ందని సూచించారు. వ్యవసాయకూలీల కొరతను ఎదుర్కొంటు-న్న ప్రస్తుత తరుణంలో వ్యవసాయంలో డ్రోన్ల యొక్క అవసరాన్ని మరియు ఉపయోగాలను సవివరంగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మైసమ్మతల్లి ఆగ్రోఫామ్ , జక్కంపూడి మరియు అమరావతి కిసాన్ డ్రోన్ గ్రూపు, రాయనపాడు సభ్యులకు కలెక్టరు గారి చేతుల మీదుగా 80??? రాయితీపై డ్రోన్లు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి. యమ్. ఎఫ్ విజయకుమారి, జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రాబోవు ఖరీఫ్ సీజనుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలియజేశారు. శ్రీ రామినేని రాజా, మండల పార్టీ ప్రెసిడెంట్ ,కాకి దేవమాత, జూపూడి గ్రామ సర్పంచ్ మరియు తదితర ప్రజాపతినిధులు పాల్గొన్నారు. పి. యమ్. సుబానీ, డిస్ట్రిక్ట్ మైక్రో ఇరిగేషన్ ఆఫీసరు, ఎమ్. శ్రీనివాసరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు, మైలవరం, బొడ్డపాటి వెంకటేశ్వరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు, విజయవాడ, డి. శైలజ, మండల వ్యవసాయ అధికారి , ఇబ్రహీంపట్నం మరియు ఇతర వ్యవసాయ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# జగన్ పర్యటనపై మహిళల నిరసన

### మహిళలపై చెప్పలు ,రాళ్లు విసిరిన వైకాపా కార్యకర్తలు

**ఒంగోలు,జూన్11(సమయజ్యోతి):**

ప్రకాశం జిల్లా పొదిలిలో మాజీ సీఎం జగన్ పర్యటన సందర్భంగా మహిళలు నిరసనకు దిగారు. అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు జగన్ కార్యక్రమాన్ని అడ్డుకునే యత్నం చేశారు. ఈ క్రమంలో నిరసన తెలుపుతున్న మహిళలపై వైకాపా కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో కొంతమంది మహిళలతో పాటు ముగ్గురు కానిస్టేబుళ్లకు గాయాలయ్యాయి. పోలీసులు రంగప్రవేశం చేసి వైకాపా కార్యకర్తలను చెదరగొట్టారు. పొదిలిలో పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించేందుకు జగన్ వస్తుండటంతో రథం రోడ్డులోని పీఎస్‌ఆర్ కాలనీ సమీపంలో నల్లబెలూన్లు, ప్లకార్డులతో మహిళలు ఆందోళన చేపట్టారు. అమరావతి మహిళలపై సాక్షి ఛానల్‌లో, వైకాపా నేతలు చేసిన అసభ్య వ్యాఖ్యలను జగన్ ఖండించక పోవడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షమాపణ చెప్పాకే ఆయన పొదిలిలో అడుగుపెట్టాలని డిమాండ్ చేశారు. 'షేమ్..షేమ్ జగన్', 'భారతిరెడ్డి మౌనం వీడాలి' తదితర నినాదాలు చేశారు. ఈ క్రమంలో నిరసన తెలుపుతున్న మహిళలపై వైకాపా కార్యకర్తలు రాళ్లదాడి చేశారు.

# రైతులకు అండగా కూటమి సర్కార్

### ఏరువాక సందర్భంగా నాగలి పట్టిన అనిత

**అనకాపల్లి,జూన్11(సమయజ్యోతి):**

రైతు దేశానికి వెన్నుముక.. రైతులకు ఎన్డీయే ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది.. టెక్నాలజీకి అనుగుణంగా ఆధునీకరణ పరికరాలు కూడా రైతులకు అందజేస్తున్నామని హోంమంత్రి అనిత వెల్లడించారు. జిల్లాలోని పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్.రాయవరం మండలం గెడ్డపాలెం గ్రామంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏరువాక కార్యక్రమంలో భాగంగా భూమి పూజ చేసింది. కాడెడ్లతో నాగలి పట్టుకొని మంత్రి అనిత పొలం దున్నారు.. అలాగే, రైతులకు రాయితీపై విత్తనాలు పంపిణి చేసింది. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా 80 శాతం రాయితీపై డ్రోన్ ప్రారంభించింది. ఇక, హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. నేడు డ్రోన్లు ఉపయోగించి, రైతులు వ్యవసాయం చేస్తున్నారు.. 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు ఇస్తున్నాం.. పాడి పంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుతున్నాను అని మంత్రి అనిత చెప్పుకొచ్చారు. నేడు డ్రోన్లను ఉపయోగించి, రైతులు వ్యవసాయం చేస్తున్నారని చెప్పారు. 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు ఇస్తున్నామని ప్రకటించారు. పాడిపంటలతో ఏపీ సుభిక్షంగా ఉండాలని హోంమంత్రి వంగలపూడి అనిత కోరుకున్నారు

# దాడి చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు

### పొదిలి ఘటనపై మంత్రి లోకేశ్ హెచ్చరిక

**అమరావతి,జూన్11(సమయజ్యోతి):**

మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి నారా లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యచేశారు. ప్రకాశం జిల్లా పొదిలిలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలు, డ్యూటీలో ఉన్న పోలీసులపై వైసీపీ సైకోలు దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. మహిళలు, పోలీసులపై రాళ్ల దాడి చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. జగన్ మోహన్ రెడ్డి మొన్న తెనాలి గంజాయి బ్యాచ్ రౌడీషీటర్లకు ఓదార్పు యాత్ర చేశారని మండిపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు.ఇప్పుడేమో తల్లిలా గౌరవించాల్సిన మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన వారికి మద్దతుగా నిలుస్తున్నారంటూ మంత్రి లోకేష్ దుయ్యబట్టారు. జగన్ తన తల్లిని, చెల్లిని మెడపట్టి బయటకు గెంటేశారని, అలాగే వారిని కోర్టుకు ఈడ్చారని ఫైర్ అయ్యారు. సొంత చెల్లి పుట్టుకపై దుష్ప్రచారం చేయించిన మీరు మహిళలను గౌరవిస్తారని ఆశించడం అత్యాశలేనని లోకేష్ విమర్శించారు. మహిళలపై వైసీపీ నేతలు మాట్లాడుతున్న మాటలకు, పొదిలిలో మహిళలపై చేసిన దాడికి జగన్‌రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని మంత్రి నారా లోకేష్ డిమాండ్ చేశారు.

# ఆర్సీబీ ఫ్రాంచైజీలో వాటాను అమ్ముతారని జోరుగా ప్రచారం

వార్తలపై బీఎస్సీ స్టాక్ ఎక్స్ చేంజీ ఆరా.. తమ ఫ్రాంచైజీని అమ్మేస్తురంటూ వస్తున్న ఊహాగానాలపై రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మేనేజ్మెంట్ స్పందించింది. తాజాగా బీఎస్సీ స్టాక్ ఎక్సచేంజీకి రాసిన లేఖలో దీనిపై స్పష్టత నిచ్చింది. నిజానికి ఇటీవల ఆర్సీబీ ఫ్రాంచైజీ టాక్ ఆఫ్ ద టౌన్ అయింది. ఈనెల 3న తొలి టైటిల్ గెలిచి, 18 ఏళ్ల కలను సాకరం చేసుకున్న ఈ జట్టుకు ఆ తర్వాత రోజే షాక్ ఎదురైంది.బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం పరిసరాలలో జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించగా, పదుల సంఖ్యలో అభిమానులు గాయపడ్డారు. అలాగే ఈ దుర్ఘటనపై కన్నెర్ర చేసిన కర్ణాటక ప్రభుత్వం ఫ్రాంచైజీ అధికారులు, ఈవెంట్ మేనేజ్మెంట్ కంపెనీ డీఎన్ఏపై కూడా కేసులు నమోదు చేసి పలు అరెస్టులు చేసింది. ఈ నేపథ్యలో ఫ్రాంచైజీలో వాటాను అమ్మడానికి మేనేజ్మెంట్ సిద్ధమైందనే వార్తలు హల్చల్ చేశాయి. ఇన్నాళ్లు అందని ద్రాక్షలా ఉన్న టైటిల్ దక్కడంతోపాటు వివాదాల నుంచి బయట పడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సోషల్ మీడియాలో చర్చ జరిగింది. తాజాగా ఆర్సీబీ మేనేజ్మెంట్ దీనికి ఫుల్ స్టాప్ పెట్టింది. ఇక ఆర్సీబీ అమ్మకం వార్తలతో ఆర్సీబీ యాజమాన్యానికి చెందని కంపెనీల షేరు మూడు శాతం ఎగబాకింది. దీంతో రంగంలోకి దిగిన బీఎస్సీ స్టాక్ ఎక్స్ చేంజీ అమ్మకానిపై వివరణ కోరింది. దీనికి జవాబిచ్చిన యాజమాన్యం.. తమకు ఇప్పట్లో ఆర్సీబీని అమ్మే ఉద్దేశం లేదని, ఇవన్నీ పుకార్లేనని స్పష్టం చేసింది. దీంతో ఆర్సీబీ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. ఐపీఎల్‌ను ప్రారంభ ఎనిమిది జట్లలో ఆర్సీబీ ఒకటి అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆర్సీబీ యాజమాని అయిన యునైటెడ్ స్పిరిట్స్‌ను విజయ్ మాల్యా సొంతం చేసుకున్నారు. యునైటెడ్ స్పిరిట్స్‌ను బ్రిటిష్‌కు చెందిన డియాజియో కొనుగోలు చేసింది. ఆ తర్వాత ఆర్సీబీ యాజమాన్యం డియాజియోకు వెళ్లింది. 2008 నుంచి ఐపీఎల్ ఆడుతున్న రాయల్ ఛాలెంజర్స్ ఈ ఏడాది తొలిసారి టైటిల్‌ను గెలుచుకుంది. దీంతో ఆ జట్టు అభిమానుల సంబరాలు అంబరాన్ని అంటాయి. అయితే అంతలోనే అనేక మలుపులు చోటు చేసుకున్నాయి. ఇక బెంగళూరు తొక్కిసలాటాపై ఐపీఎల్ మాజీ కమిషనర్ లలిత్ మోదీ విచారం వ్యక్తం చేశాడు. అలాంటి దుర్ఘటన జరిగి ఉండకుండా చర్యలు తీసుకునే ఉంటే బాగుండేనని వ్యాఖ్యానించాడు. బెంగళూరు తొక్కిసలాటలో అన్ని రంగాల వైఫల్యం కనిపిస్తోందని మోదీ వ్యాఖ్యానించాడు. ప్రభుత్వ అధికారులతోపాటు టీమ్ మేనేజ్మెంట్ సరిగ్గా ఏర్పాట్లు చేయకుండానే ఇంత భారీ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయడం సరికాదని తెలిపాడు. ఇలాంటివి అవాయిడ్ చేస్తే బాగుండేనని పేర్కొన్నాడు. నిజానికి ఉత్సవ వేడుకలను ఆదివారానికి షిఫ్ట్ చేయాలని పోలీసులు సూచించినా, విదేశీ ప్లేయర్లు అందుబాటులో ఉండరంటూ హడావిడిగా ఫ్రాంచైజీ యాజమాన్యం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.







## మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో రెండో స్థానంలో స్మృతి మంధాన

తాజా ఐసిసి మహిళల వన్డే ర్యాంకింగ్స్ విడుదలలో భారత్‌కు చెందిన స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన తన స్థానం నిలుపుకోవడంలో విజయవంతమైంది. ఆమె ఇప్పటికీ రెండో స్థానంలో కొనసాగుతోంది. ఇదే సమయంలో, ఇంగ్లాండ్‌కు చెందిన వికెట్ కీపర్-బ్యాటర్ అమీ జోన్స్ అత్యుత్తమ ఫామ్‌లో ఉండటంతో తన ర్యాంకింగ్స్‌ను క్షణాల్లో మార్చేసింది. వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో అద్భుత సెంచరీలతో మెరిసిన జోన్స్, %×జజ% మహిళల %ాణ×% బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో మూడు స్థానాలు ఎగబాకి ఏడవ స్థానానికి చేరుకుంది. అయితే ఇది తాత్కాలికం కాకుండా, రెండవ వన్డేలో 98 బంతుల్లో 129 పరుగులు చేసిన ఆమె, తన స్థిరతతో ప్రస్తుతం నాలుగో స్థానానికి చేరి 689 రేటింగ్ పాయింట్లను సొంతం చేసుకుంది. ఈ స్థాయికి చేరుకోవడం ద్వారా జోన్స్, లారా వోల్వార్ట్, స్మృతి మంధాన, నాట్ స్కైవర్-బ్రంట్‌లుగా పేరొందిన అగ్ర శ్రేణి త్రయానికి సమీప పోటీదారిగా నిలిచింది.ఇంగ్లాండ్ జట్టు వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను అజేయంగా ముగించడంలో అమీ జోన్స్ కీలక పాత్ర పోషించింది. అదే జోష్‌ను టీ20 సిరీస్‌కి కూడా తీసుకెళ్లి, ఆ సిరీస్‌ను 3-0 తేడాతో గెలుచుకోవడంలో వారు సమర్థత చూపారు. జోన్స్ ఫామ్‌తో పాటు బౌలింగ్ విభాగంలో కేట్ క్రాస్ కూడా అదరగొట్టింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆమె మొత్తం మూడు వికెట్లు తీసింది. ముఖ్యంగా చివరి వన్డేలో 1/15తో అద్భుత ఆర్థికంగా బౌలింగ్ చేసి టీమ్ విజయంలో తనవంతు పాత్ర పోషించింది. ఈ ప్రదర్శన వల్ల ఆమె %×జజ% మహిళల %ాణ×% బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఎనిమిదో స్థానానికి చేరుకుంది.ఇప్పుడు రాబోయే భారత పర్యటన నేపథ్యంలో, అమీ జోన్స్, కేట్ క్రాస్‌లు తమ మెరుగైన ప్రదర్శనలతో ర్యాంకింగ్స్‌లో మరింత ఎత్తుకు చేరే అవకాశాలు ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మొత్తంగా, ప్రస్తుతం మహిళల వన్డే క్రికెట్‌లో ర్యాంకింగ్స్ పోటీ అత్యంత ఉత్కంఠభరితంగా మారింది. లారా వోల్వార్డ్, మంధాన, నాట్ స్కైవర్‌లు టాప్‌లో కొనసాగుతుండగా, అమీ జోన్స్ తమ దూకుడు ప్రదర్శనతో అదే స్థాయికి చేరేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

## చలరేగిన దక్షిణాఫ్రికా బౌలర్లు

### 4 వికెట్లు కోల్పోయి ఆస్ట్రేలియా

దక్షిణాఫ్రికా జట్టు 2025 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌ను అద్భుతంగా ప్రారంభించింది. లండన్‌లోని లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో బుధవారం, జూన్ 11న ఫైనల్ మ్యాచ్‌లో ఉదయం సెషన్‌లోనే ఆస్ట్రేలియా టాపార్డర్ బ్యాటర్లు ఔటయ్యారు. సఫారీ పేసర్లు మార్కో జాన్సన్, కగిసో రబాడ బంతులకు ఆసీస్ బ్యాటర్ల వద్ద సమాధానం లేకుండా పోయింది. ఆస్ట్రేలియా తొలి సెషన్లోనే నలుగురు స్టార్ బ్యాటర్ల వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.ఆస్ట్రేలియా ప్రస్తుతం లంచ్ సమయానికి 67/4 స్కోరుతో ఉంది. లంచ్ అనంతరం మొదటి రోజు ఆట కొనసాగుతోంది. ప్రస్తుత వరల్డ్ టెస్ట్ ఛాంపియన్లు ఆస్ట్రేలియా టాపార్డర్ ను సఫారీ పేసర్లు ఓ ఆటాడుకున్నారు. మొదట ఉస్మాన్ ఖవాజా (0) డకౌట్ అయ్యాడు. 20 బంతులాడిన ఖవాజా సఫారీ పేసర్ రబాడ బౌలింగ్ లో ఔటయ్యాడు. వన్ డౌన్ బ్యాటర్ కామెరాన్ గ్రీన్ (4)ను సైతం రబాడ పెవిలియన్ బాట పట్టించాడు. మార్నస్ లాబుషేన్ (17), స్టీవ్ స్మిత్ ఆసీస్ ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశారు. కానీ మార్కో జాన్సన్ బౌలింగ్ లో లబుషేన్ ఆడిన బంతిని కీపర్ వీరిన్నే అదుకోవడంతో నిరాశగా వెనుదిరిగాడు. దక్షిణాఫ్రికాకు తలనొప్పిగా మారతాడనుకున్న ట్రావిస్ హెడ్ (11) ను సైతం జాన్సన్ ఔట్ చేశాడు. హెడ్ ఆడిన బంతిని కీపర్ క్యాచ్ అందుకోవడంతో ఆసీస్ 4వ వికెట్ సైతం కోల్పోయింది. లంచ్ సమయానికి ఆస్ట్రేలియా 23.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 67 పరుగులు చేసింది. క్రీజులో స్టీవ్ స్మిత్ (37), వెబ్‌స్టర్ (0) ఉన్నారు.

## ఓపెనింగ్ కోసం రేసులో ముగ్గురు ప్లేయర్లు!

భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జూన్ 20న ఆరంభం కానుంది. ఆగస్టు 4 వరకు కొనసాగుతుంది. ఈ పర్యటన కోసం భారత జట్టు ఇంగ్లాండ్‌కు చేరుకుంది. గతంలో, ఇండియా ఎ జట్టు ఇంగ్లాండ్ లయన్స్‌తో ప్రాక్టీస్ మ్యాచ్ ఆడుతున్నప్పుడు, టీమ్ ఇండియా కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్ బ్యాట్ బలహీనంగా ఉన్నట్లు కనిపించింది. కాబట్టి, ఇప్పుడు కెఎల్ రాహుల్ స్థానం కూడా ప్రమాదంలో ఉందని చెప్పడం తప్పు కాదు.గత మ్యాచ్‌లో అభిమన్యు బ్యాట్ నిశ్శబ్దంగా ఉంది, కానీ రెండవ మ్యాచ్‌లో, జట్టు కెప్టెన్ అర్ధ సెంచరీ చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అభిమన్యు ఈశ్వరన్‌ను ఇండియా ఎ జట్టు కెప్టెన్‌గా నియమించారు. రెండవ టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో, అభిమన్యు 13 బంతుల్లో 11 పరుగులకే ఔటయ్యాడు. రెండవ ఇన్నింగ్స్‌లో, కెప్టెన్ బ్యాట్ నుండి పరుగులు వచ్చాయి. రెండో ఇన్నింగ్స్‌లో అభిమన్యు ఈశ్వరన్ 92 బంతుల్లో 80 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో భారత జట్టు బలమైన స్థితిలో ఉంది. అతను కొన్ని పరుగుల తేడాతో తన సెంచరీని కోల్పోయాడు. కానీ అతని అద్భుతమైన ప్రదర్శన టీం ఇండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో పెద్ద తేడాను కలిగిస్తుంది.నంబర్ వన్ స్థానంలో బ్యాటింగ్ చేసిన అభిమన్యు, కెఎల్ రాహుల్‌తో కలిసి రెండో వికెట్‌కు 88 పరుగులు జోడించాడు. అభిమన్యుకు గతంలో భారత టెస్ట్ జట్టులో అవకాశం లభించింది. కానీ అతనికి చివరి 11 మందిలో అవకాశం రాలేదు. అయితే, రోహిత్ రిటైర్మెంట్ తర్వాత, ఈసారి అభిమన్యు టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేయడం ఖాయంగా కనిపిస్తోంది. అభిమన్యు 102 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌ల్లో 7750 పరుగులు చేశాడు. ఈ కాలంలో, అతను 27 సెంచరీలు సాధించగా, 30 హాఫ్ సెంచరీలు కూడా అతని బ్యాట్ నుండి వచ్చాయి. భారత ఎ జట్టు ప్రాక్టీస్ మ్యాచ్‌లో కరుణ్ నాయర్ అద్భుతంగా రాణించాడు. డబుల్ సెంచరీ సాధించాడు. అంతకుముందు, కరుణ్ ఐపిఎల్, దేశీయ క్రికెట్‌లో కూడా చారిత్రాత్మక పని చేశాడు. కాబట్టి, కరుణ్ నాయర్ ఓపెనర్‌గా ఎంపిక కావచ్చు. మరోవైపు, కెఎల్ రాహుల్ కూడా సెంచరీ చేసి రోజును కాపాడుకున్నాడు. కాబట్టి ఇప్పుడు ఈశ్వరన్‌కు అవకాశం లభిస్తుందో లేదో చూడాలి. యశస్వి జైస్వాల్ ఓపెనర్ గా బరిలోకి దిగనున్నాడు. అయితే మరో ఓపెనింగ్ స్లాట్ కోసం ప్రస్తుతం తీవ్రమైన పోటీ నెలకొని ఉంది. రేసులో కేఎల్ రాహుల్, అభిమన్యు ఈశ్వరన్, సాయి సుదర్శన్ లు ఉన్నారు. టీమిండియా : శుబ్‌మాన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్, రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్/వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), అభిమన్యు ఈశ్వరన్, మహ్మద్ జయస్వర్, మహ్మద్ జయస్వర్, బి.ఎస్. ప్రసిద్ కృష్ణ, కరుణ్ నాయర్, వాషింగ్టన్ సుందర్, ఆకాష్ దీప్, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్.

## శ్రేయస్ ను జట్టులో చేర్చకపోవడంపై సెలెక్టర్లపై గంగూలీ తీవ్ర విమర్శలు



శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో టీమిండియా ఇంగ్లాండ్‌తో 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం సన్నాహాలు చేస్తోంది. యువ ఆటగాళ్లతో నిండిన ఈ జట్టుకు ఇంగ్లాండ్‌లో గెలవడం కష్టమే కానీ అసాధ్యం కాదు. ఇటువంటి సమయంలో టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ శ్రేయస్ అయ్యర్‌ను జట్టులో చేర్చకపోవడంపై సెలెక్టర్లపై తీవ్ర విమర్శలు గుప్పించారు.జూన్ 20 నుంచి భారత జట్టు తొలి టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. దీని కోసం జూన్ 7 నుంచి ఆటగాళ్లు ఇంగ్లాండ్‌లో ప్రాక్టీస్ చేస్తున్నారు. జస్‌ప్రీత్ బుమ్రా, రిషబ్ పంత్, కరుణ్ నాయర్ వంటి ఆటగాళ్ల అనుభవం ఈ పర్యటనలో తప్పకుండా ఉపయోగపడుతుంది. అయితే చాలా మంది యువ ఆటగాళ్లకు ఇంగ్లాండ్ పరిస్థితులు సవాలుగా మారనున్నాయి. ఓ ఇంటర్వ్యూలో సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ.. " ఆస్ట్రేలియాలో మన యువ జట్టు అద్భుతంగా రాణించింది. అప్పుడు రోహిత్-విరాట్ లేరు. శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, అభిమన్యు, యశస్వి జైస్వాల్, కరుణ్ నాయర్ తిరిగి వచ్చారు. నా దృష్టిలో ఇది వీరందరికీ ఒక అవకాశం.. ఎటువంటి ఒత్తిడి లేదు. ఈ పరిస్థితులు మీకు సవాలు విసురుతాయి కానీ మిమ్మల్ని తీర్చిదిద్దుతాయి కూడా."అని అన్నారు.ఈ ఇంటర్వ్యూలో సౌరవ్ గంగూలీ శ్రేయస్ అయ్యర్‌ను జట్టులో చేర్చకపోవడంపై సెలెక్టర్లపై సౌరవ్ గంగూలీ విమర్శలు గుప్పించారు. సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ.. " శ్రేయస్ అయ్యర్ ఒక సంవత్సరంగా తన అత్యుత్తమ ప్రదర్శన ఇస్తున్నాడు. శ్రేయస్ అయ్యర్ జట్టులో ఉండాల్సింది. శ్రేయస్ అయ్యర్ జట్టు నుంచి బయట ఉండాల్సిన ఆటగాడు కాదు. అయ్యర్ ఇప్పుడు ఒత్తిడిలో కూడా మంచి ఇన్నింగ్స్ లు ఆడుతున్నాడు. బాధ్యతలను అర్థం చేసుకుంటున్నాడు. షార్ట్ బంతులను కూడా ఆడుతున్నాడు. టెస్ట్ క్రికెట్ భిన్నంగా ఉన్నప్పటికీ శ్రేయస్ అయ్యర్ ఈ సిరీస్‌లో చేరితే అతని సామర్థ్యాన్ని చూడాలని కోరుకుంటున్నాను." అని గంగూలీ పేర్కొన్నారు.శ్రేయస్ అయ్యర్ టెస్ట్ కెరీర్‌ను పరిశీలిస్తే.. 14 మ్యాచ్‌లలో 24 ఇన్నింగ్స్‌లలో 36.86 సగటుతో 811 పరుగులు చేశాడు. అందులో ఒక సెంచరీ, 5 అర్ధ సెంచరీలు ఉన్నాయి. శ్రేయస్ అయ్యర్ తన చివరి టెస్ట్ మ్యాచ్‌ను ఫిబ్రవరి 2024లో ఇంగ్లాండ్ జట్టుతో ఆడాడు.భారత టెస్ట్ జట్టు:శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురేల్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్.

# కుబేర నుంచి డుండుం పాట విడుదల

నాగార్జున, ధనుష్, రష్మిక మందన్న కాంబినేషన్‌లో టాలీవుడ్ సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'కుబేర'. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మాతలు. జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచిన మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన పాటలు, గ్లిమ్స్ టీ-జర్ మూవీపై అంచనాలను రెట్టింపు చేశాయి. ఈనేపథ్యంలో ఈ చిత్రం నుంచి పీపీ డుండుండుం అంటూ కథానాయిక రష్మికపై చిత్రీకరించిన వీడియో సాంగ్‌ను మేకర్స్ బుధవారం ఉదయం విడుదల చేశారు. చైతన్య పింగళి సాహిత్యం అందించిన ఈ పాటను మంగ్లీ సోదరి ఇంద్రావతి చౌహాన్ ఆలపించగా రాక్‌స్టార్ దేవీశ్రీ ప్రసాద్ సంగీతం సమకూర్చాడు. ఈ పాట వింటుంటే మరో హిట్ అవడమే గాక సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంటుందని నెటిజన్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



శాలిని పాండే తరవాత పెద్దగా సినిమాల్లో కనిపించలేదు. బాలీవుడ్‌లో మాత్రం అవకాశాలు దక్కించుకుంటోంది. ఈ మధ్య ఈ అమ్మడు తన

# మత్తెక్కించేస్తున్న శాలిని పాండే

ఎక్స్‌పోజింగ్‌తో కుర్రకారును మత్తెక్కిస్తోంది. తాజాగా శాలిని ఫోటోలు హాట్‌హాట్‌గా మారాయి.

# బన్నీ కథతో...ఎన్టీఆర్ సినిమా


## రూట్ మార్చిన దర్శకుడు త్రివిక్రమ్

ప్రస్తుతం గత కొన్నిరోజులుగా త్రివిక్రమ్ తరువాతి ప్రాజెక్ట్ గురించే చర్చ నడుస్తోంది. పుష్ప 2 తరువాత అల్లు అర్జున్,. త్రివిక్రమ్‌తో ఒక సినిమా చేయాల్సి ఉంది. డైనమిక్ ద్యూ అనే పేరుతో బన్నీ - త్రివిక్రమ్ సినిమాను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు కూడా. ఇక పుష్ప 2 తరువాత.. బన్నీ, అట్లీ సినిమాను ఓకే చేయడంతో పాటు పట్టాలు కూడా ఎక్కించేశాడు. అట్లీ- సినిమా అవ్వడానికి దాదాపు ఏడాది పడుతుంది. ఈలోపు గురూజీ.. ఎప్పటినుంచో వెంకటేష్ తో ఒక సినిమా చేయాలనుకుంటున్న విషయం తెల్సిందే. ఇప్పుడు ఆ సినిమాను పట్టాలెక్కించి పనిలో ఉన్నాడు. ఇక ఇది కాకుండా రామ్ చరణ్ తో కూడా మరో సినిమాను ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే చరణ్ కు కథ వినిపించడం, ఆయన ఓకే చెప్పడం కూడా జరిగిందట. అయితే చరణ్ తో సినిమా అనేసరికి.. అది బన్నీకి వినిపించిన కథనే అని టాక్ నడిచింది. అందుతున్న సమాచారం ప్రకారం.. చరణ్ కు గురూజీ చెప్పిన కథ బన్నీది కాదట. అది పూర్తిగా వేరని తెలుస్తోంది. ఇక బన్నీకి చెప్పిన కథను త్రివిక్రమ్.. ఎన్టీఆర్ కు చెప్పడానికి రెడీ అయ్యినట్లు- తెలుస్తోంది. అట్లీ- సినిమా తరువాత అయినా త్రివిక్రమ్ సినిమాకు బన్నీ గ్రీన్ సిగ్నల్ ఇస్తాడా అనే నమ్మకం లేదు. దీంతో బన్నీతో సినిమాను క్యాన్సిల్ చేసుకొని ఆ కథను ఎన్టీఆర్ తో చేయాలని చూస్తున్నాడని టాక్. మైథలాజికల్ జోనర్ కాబట్టి.. ఎన్టీఆర్ బాగా సెట్ అవుతాడని, ఈ కథకు ఎన్టీఆర్ కూడా ఓకే చెప్పేలా ఉన్నాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఎన్టీఆర్ త్రివిక్రమ్ కాంబోలో అరవింద సమేత లాంటి హిట్ పడింది. ఇప్పుడు ఈ కాంబో రిపీట్ అవుతుంది. ఈ ఏడాదిలోనే గురూజీ.. వెంకటేష్ మూవీని పట్టాలెక్కిస్తాడు. అది వచ్చే ఏడాదికి రిలీజ్ అవుతుంది. దీని తరువాత చరణ్ మూవీ. ఒకవేళ చరణ్ కనుక బిజీగా ఉంటే.. ఎన్టీఆర్ మూవీని సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నాడట త్రివిక్రమ్. ఇంకోపక్క ఎన్టీఆర్ .. వార్ 2 ను ముగించి ప్రశాంత్ నీల్ సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా కూడా వచ్చే ఏడాదిలోపు పూర్తి అవుతుంది. ఎన్టీఆర్ కనుక గ్రీన్ సిగ్నల్ ఇస్తే.. వచ్చే ఏడాదిలోనే ఈ సినిమా పట్టాలెక్కోస్తోంది. మరి ఎన్టీఆర్- త్రివిక్రమ్ కాంబో రిపీట్ అవుతుందో లేదో చూడాలి.



# న్యూ ఏజ్ లవ్ స్టోరీ 'సయారా'

యష్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్ మీద మోహిత్ సూరి తెరకెక్కిస్తున్న న్యూ ఏజ్ లవ్ స్టోరీ 'సయారా'.ఈ మూవీతో అహాన్ పాండే తెరకు పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాలో అనీత్ పద్దా హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇటీవల రిలీజ్ చేసిన 'సయారా' టీజర్, టైటిల్ సాంగ్ అందరినీ ఆకట్టుకుంది. ఇదొక న్యూ ఏజ్ లవ్ స్టోరీ అని, నేటి ట్రెండ్‌కి, యూత్‌ని అద్దం పట్టేలా ఉందని టీజర్ చూస్తే అర్థం అవుతుంది. తాజాగా సయారా నుంచి రెండో పాటను రిలీజ్ చేశారు. 'బర్బాద్' అంటూ సాగే ఈ పాటను యంగ్ సెన్సేషన్ జుబి న్ ఆలపించారు. ఈ పాటకు ది రిష్ సాహిత్యా న్ని అందించడమే కాకుండా బాణీని సమకూర్చారు. ఇక ఈ రొమాంటిక్ లవ్ సాంగ్ కోసం జుబిన్‌ను ఎంచుకోవ డానికి ప్రత్యేక కారణం ఉందని దర్శకుడు మోహిత్ తెలిపారు. ఈ మేరకు మోహిత్ మాట్లాడుతూ.. 'ప్రేమ పాట ల్ని పాడేందుకు ప్రతీ తరంలో ఓ గాయకుడు పుట్టు-కొస్తారు. ఈ తరానికి జుబిన్ అలాంటి ఓ గ్రేట్ సింగర్. సయారా ఆల్బమ్‌లో జుబిన్ ఒక ఫీల్ గుడ్ రొమాంటిక్ ట్రాక్ పాడాలని నేను అనుకున్నాను. నేను బర్బాద్ ట్యూన్ విన్నప్పుడు జుబిన్ గాత్రం సరిగ్గా సరిపోతుందని భావించాను. ఆయన గొంతులో ఇలాంటి రొమాంటిక్ లవ్ సాంగ్స్ ఇంకా ఎక్కువ ప్రభావాన్ని చూపిస్తాయి. సయారా -టైటిల్ ట్రాక్‌కి మాకు లభించిన అద్భుతమైన స్పందన తర్వాత మళ్లీ ఇలా 'బర్బాద్'ను తీసుకు వస్తున్నాం. ఈ పాటకి కూడా ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వస్తుందని ఆశిస్తున్నాము'అని అన్నారు. ఈ మూవీని జూలై 18న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు.



# ఉస్తాద్ రెగ్యులర్ షూటింగ్

ఇటీవలే 'హరిహర వీరమల్లు' చిత్రం డబ్బింగ్ పనుల ముగించారు పవన్ కల్యాణ్. ఇప్పుడు ఆయన 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రం సెట్స్‌లోకి అడుగుపెట్టారు. ఈ చిత్రం తాజా షెడ్యూల్ మంగళవారం హైదరాబాద్‌లోని అల్యూ మినియం ఫ్యాక్టరీలో మొదలైంది. పవన్‌కల్యాణ్‌తో పాటు- ఇతర తారాగణంపై కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. నెల రోజుల పాటు ఈ షెడ్యూల్ సాగనుంది. ఈ చిత్రంలో పవన్‌కు జోడీగా శ్రీలీల నటిస్తున్నారు. గతంలో పవన్‌కల్యాణ్‌తో 'గబ్బర్‌సింగ్' లాంటి బ్లాక్‌బస్టర్‌ను తెరకెక్కించిన హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, సినిమాటోగ్రఫీ: అయనంక బోస్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, డైరెక్టర్ హరీష్ శంకర్, మైత్రి మూవీ మేకర్స్ సెన్సేషనల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చాలాకాలంగా పెండింగ్‌లో ఉంది. పవన్ ఎంట్రీతో సెట్స్‌లో జోష్ నెలకొంది. పవన్ కళ్యాణ్‌తో పాటు- సినిమాలోని ప్రముఖ తారాగణం కూడా షూటింగ్‌లో పాల్గొంటోంది. నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. ఈచిత్రానికి రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. రామ్-, లక్ష్మణ్ ద్వయం యాక్షన్ సీక్వెన్స్‌లను కొరియోగ్రఫీ చేస్తున్నారు.



# రిలీజ్‌కురెడీ అయిన నిశ్శబ్దం

మనోజ్ కుమార్, ఆశిత రెడ్డి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా నిశ్శబ్ద చిత్రాన్ని శ్రీరిషి సాయి ప్రొడక్షన్ బ్యానర్‌పై శ్రీనివాస్, ఎం.సంధ్యారాణి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్ కథతో దర్శకుడు రమణమూర్తి తంగెళ్లపల్లి రూపొందిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న నిశ్శబ్ద సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. మంగళవారం నిర్మాత శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర టీజర్ ను హైదరాబాద్‌లో ఘనం గా రిలీజ్ చేశారు. అనంతరం చిత్రబృందం కేక్ కట్ చేసి నిర్మాత శ్రీనివాస్ బర్త్ డే సెలబ్రేషన్స్ జరిపారు. ఈ కార్యక్రమంలో యువ హీరోలు కృష్ణ, సంజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత శ్రీనివాస్ మాట్లాడుతూ 'నిశ్శబ్ద టీజర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా.సినిమా కూడా అంతే బాగుంటు-ంది. త్వరలోనే మా మూవీని థియేటర్స్ లోకి తీసుకొస్తాం. ఇంకా నాలుగైదు ఆసక్తికరమైన మూవీస్ మా ప్రొడక్షన్ నుంచి రాబోతున్నాయి. ప్రస్తుతం ఆ చిత్రాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి'అని అన్నారు. డైరెక్టర్ రమణమూర్తి తంగెళ్లపల్లి (శపశశపషసషతా ÷ుశగ్గ!÷శూశె) మాట్లాడుతూ 'నిశ్శబ్ద చిత్రాన్ని హారర్‌గా థ్రిల్లర్ తెరకెక్కిస్తున్నాను. ఈ సినిమా చేసే క్రమంలో ప్రొడ్యూసర్ శ్రీనివాస్ ఎంతో సపోర్ట్ అందించారు. అందరి ఆదరణతో 'నిశ్శబ్ద' సినిమా త్వరలోనే థి యేటర్స్‌లోకి వచ్చి మంచి విజయాన్ని సాధిస్తుందని ఆశిస్తున్నా'అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ని ర్మాత ఎం. సంధ్యారాణి, హీరో మనోజ్ కుమార్, హీరోయిన్ ఆశితరెడ్డి, సూర్య, నాగలక్ష్మిపాల్గొన్నారు.

EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685